www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews   akshithatelugudaily

సంపుటి : 14   సంచిక : 122 | బుధవారం 20, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







## ఓటమి ఫ్రస్టేషన్‌తోనే

# ప్రతిపక్షాల రాద్ధాంతం

### ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేస్తుండటంపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ప్రతిపక్షాలు నిరాశ, నిస్పృహ లకు లోనయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు. ఆ ఫ్రస్టేషన్‌తోనే ప్రతిపక్ష పార్టీల సభ్యులు పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్య లు చేశారు. ప్రతిపక్ష పార్టీల ఈ తరహా ప్రవర్తన చూస్తుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వాళ్ల సంఖ్యలు మరింత దిగజారుతా యనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కాగా, పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. పలు కీలక బిల్లులకు పార్లమెంట్ ఆమోదముంద్ర వేయించాలని చూస్తున్న కేంద్రానికి ఇది తలనొప్పిగా మారింది. దాంతో ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్‌లకు కేంద్రం తెరలేపింది. దాంతో ఇప్పటివరకు ఉభయసభల్లో మొత్తం 141 మంది ప్రతిపక్ష ఎంపీలు సస్పెన్షన్‌కు గురయ్యారు.

## ఢిల్లీ పర్యటనలో

# సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీ



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీలో సీఎం రేవంత్ షెడ్యూల్ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీలో అధికార నివాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు.

- ఏఐసీసీ అగ్రనేతలతో కీలక భేటీ
- తెలంగాణ భవన్ అధికారులపై సీఎం ఆగ్రహం

2లో

## కాంగ్రెస్ గ్యారెంటీల

# పరిస్థితి ఏంటి..?

### ఈ ప్రశ్నలకు జవాబివ్వండి..?

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా కర్ణాటక సీఎంపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా ప్రజలను మోసగించేలా అబద్ధపు హామీలు ఇవ్వడం వలనే మా పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది అని కేటీఆర్ తెలిపారు.

వార్త 2లో

## కొత్తగా 142 కరోనా కేసులు..

### కర్ణాటకలో ఒకరు మృతి



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశంలో మళ్లీ కరోనా కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. కొత్తగా 142 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 1,970కి చేరింది. కర్ణాటకలో ఒకరు మృతి చెందారు. నిన్న కేరళలో ఐదుగురు, యూపీలో ఒకరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో కరోనా మృతుల సంఖ్య ఏడుకు చేరింది. కరోనా కారణంగా ఇప్పటి వరకు 5,33,318 మంది మరణించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కరోనా నుంచి 4.44 కోట్ల మంది రికవరీ కాగా, రికవరీ రేటు 98.81 శాతంగా ఉంది.



## ప్రజావాణి చాలా బాగా జరుగుతోంది

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందన్నారు. ఈరోజు 5126 దరఖాస్తులు వచ్చాయని.. వీటిలో చాలా మంది సొంత ఇల్లు లేదని వచ్చారన్నారు. నిరుద్యోగులు కూడా ఎక్కువ సంఖ్యలో వచ్చారని తెలిపారు. వాళ్ల సమస్యలు ఖచ్చితంగా పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల ఆటో వాళ్ళు ఇబ్బంది పడుతున్నారని.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.

## ఆర్థిక లావాదేవీలతోనే వరుస హత్యలు

వార్త 2లో

## జేఎన్- 1 కొవిడ్ వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదు

వార్త 2లో

## నాలుగోసారి.. 'ఇండియా'

# కూటమి భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల కూటమి 'ఇండియా' నేతలు మరోసారి భేటీ అయ్యారు. ఢిల్లీలోని అశోక హెూటల్ ఈ సమావేశానికి వేదికయ్యింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, శరద్ పవార్, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, ఉద్ధవ్ ఠాక్రే ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.



వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండాగా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం.

## 141 మంది లోక్‌సభ ఎంపీలపై సస్పెన్షన్.. రికార్డ్ బ్రేక్..!!



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్‌లో సస్పెన్షన్ల పరంపర కొనసాగుతోంది. ఇవాళ కూడా 49 మంది లోక్‌సభ ఎంపీలను సస్పెండ్ చేశారు. స్మోక్ అటాక్‌పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆందోళన చేస్తున్న సభ్యుల్ని రోజువారిగా సస్పెండ్ చేస్తోంది ప్రభుత్వం. సోమవారం ఒక్క రోజే పార్లమెంట్‌లో 79 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. అదే జోరులో ఇవాళ కూడా మరో 49 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. దీంతో పార్లమెంట్ నుంచి శీతాకాల సమావేశాల్లో సస్పెన్షన్‌కు గురైన వారి సంఖ్య మొత్తం 141కి చేరుకున్నది.



2

## 'ఇండియా' కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గే..?

## కాళేశ్వరంపై కాంగ్రెస్ తీరు పట్ల అనుమానాలున్నాయ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ నివేదిక అడిగిందని.. మార్చ్ 2023లోనే కాగ్ లేఖ పంపిందని బీజేపీ నేత రఘునందనరావు అన్నారు. మంగళవారం



మీడియాతో మాట్లాడుతూ.. తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అని భయపడి దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు పట్ల తమకు అనుమానాలున్నాయన్నారు. దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిందన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీబీఐ ఎంక్వైరీ చేయాలని అమిత్ షాకు లేఖ రాశారని.. ఇప్పుడెందుకు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు రేవంత్ లేఖ రాయట్లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ కాదని.. అది ప్రాజెక్ట్‌లో చిన్న భాగమే అని అన్నారు. కాళేశ్వరం పక్కన పెట్టేసి మెడిగడ్డ వరకే చర్చ సాగుతోందన్నారు.

# ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీ

## ఏఐసీసీ అగ్రనేతలతో కీలక భేటీ

## తెలంగాణ భవన్ అధికారులపై సీఎం రేవంత్ ఆగ్రహం ?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీలో సీఎం రేవంత్ షెడ్యూల్ బిజీ బిజీగా ఉన్నారు. ఢిల్లీలో అధికార నివాసాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ నంబర్ 23లో ఉన్న అధికారిక నివాసానికి సీఎం రేవంత్‌రెడ్డి చేరుకున్నారు. తొలిసారి అధికారిక నివాసానికి సీఎం రేవంత్ వచ్చారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధికారిక నివాసం నుంచి ఖాళీ చేయడంతో ఈరోజు సీఎం రేవంత్ సందర్శించారు.సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి ఢిల్లీలోని తుగ్లక్‌రోడ్డులో గల బంగ్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారు. మంగళ, బుధవారం ఢిల్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఉండనున్నారు. ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను రేవంత్‌రెడ్డి కలవనున్నారు.



### ఏఐసీసీ అగ్రనేతలతో కీలక భేటీ

కాగా.. ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీల ఎంపిక సహా పార్లమెంటు ఎన్నికల్లో వ్యవహరించాల్సిన అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించనున్నారు. సోనియాగాంధీని తెలంగాణ నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పీసీసీ చేసిన తీర్మానాన్ని అధిష్ఠానానికి అందించనున్నారు. అలాగే, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తదితర అంశాలపైనా కేంద్రంలోని ముఖ్యులను కలిసి వారితో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటన ముగించుకుని గురువారం తిరిగి హైదరాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బయలుదేరి వచ్చే అవకాశం ఉంది.

### తెలంగాణ భవన్ అధికారులపై సీఎం రేవంత్ ఆగ్రహం ?

ఢిల్లీ: తెలంగాణ భవన్ అధికారులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మందలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేమ్ ప్లేట్ తయారీలో అధికారుల నిర్లక్ష్యం వహించారు. అధికారిక నివాసానికి పెట్టిన నేమ్ ప్లేట్‌లో ఉర్దూని తెలంగాణ భవన్ అధికారులు విస్మరించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో అధికార భాషగా ఉర్దూ ఉన్నది. ఉర్దూని విస్మరించి... తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో నేమ్ ప్లేట్ అధికారులు తయారు చేయించారు. ఉర్దూని నేమ్ ప్లేట్‌లో పెట్టి మరో బోర్డు తయారు చేయించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.కాగా.. ఢిల్లీ తుగ్లక్ రోడ్డు నివాసం వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరుతో ఉన్న నేమ్ ప్లేట్‌ని మార్చారు. ఇప్పటి వరకు కేసీఆర్ అధికారిక నివాసంగా ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులోని 23వ నెంబర్ బంగ్లా ఉన్నది. ఎన్నికల్లో ఓటమి తర్వాత... ఇటీవల బంగ్లా ఖాళీ చేసి కేసీఆర్ వ్యక్తిగత వస్తువులను వేరే చోటుకు ఆయన సిబ్బంది తరలించారు. 2004 నుంచి 2014 వరకు ఎంపీగా, మంత్రిగా తుగ్లక్ రోడ్డు నివాసం నుంచే కేసీఆర్ కార్యకలాపాలు జరిపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత... 2014 నుంచి 2023 డిసెంబర్ తొలి వారం వరకు ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ అధికారిక నివాసంగా తుగ్లక్ రోడ్డు బంగ్లా ఉన్నది. ఎన్నికల ఫలితాల అనంతరం... బంగ్లా ఖాళీ చేసి తెలంగాణ భవన్ అధికారులకు కేసీఆర్ సిబ్బంది అందజేశారు. సుమారు 20 ఏళ్ల పాటు కేసీఆర్ అధికారిక నివాసంగా తుగ్లక్‌రోడ్డు బంగ్లా ఉన్నది. సీఎంగా ప్రమాణ స్వీకారం తర్వాత ఈరోజు తొలిసారి బంగ్లాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించారు. ప్రస్తుతం రేవంత్ నివాసంగా ఎంఎస్ ఫ్లాట్స్ యమున అపార్ట్‌మెంట్‌లో 902 ఫ్లాట్ ఉన్నది. త్వరలో యమున అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఖాళీ చేయనున్నట్లు సమాచారం. తుగ్లక్ రోడ్డు బంగ్లాలో మార్పులు చేర్పుల తర్వాత... పూజ చేసి అధికారికంగా బంగ్లాను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ గ్యారెంటీల పరిస్థితి ఏంటి..?

## ఈ ప్రశ్నలకు జవాబివ్వండి..?

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా కర్ణాటక సీఎంపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా ప్రజలను మోసగించేలా అబద్ధపు హామీలు ఇవ్వడం వలనే మా పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను డిసెంబర్ 9వ తేదీ నాటికి నెరవేరుస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తామన్న రైతు భరోసా ఎక్కడ పోయింది? రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీ ఏమైంది? రూ. 4 వేల ఆసరా పెన్షన్ ఏమైంది..? రూ. 500కే గ్యాస్ సిలిండర్ అన్న మాట ఎక్కడ పోయింది..? ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామన్నారు కదా ఆ మాట ఏమైంది..? మొదటి కేబినెట్‌లోనే మెగా డీఎస్సీ పైన ప్రకటన ఉంటుందని చెప్పిన హామీపై చర్యలు ఏవి..? మొదటి కేబినెట్‌లోనే 6 గ్యారెంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని చెప్పిన మాట ఏది..? ఇలా మీరు ఇచ్చిన హామీలు నకిలీవా..? లేదా ఈ మాటలు చెప్పిన మీ కాంగ్రెస్ నేతలు నకిలీలా చెప్పాలి అని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. మరి మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన మీ పార్టీ పరిస్థితి వివరించగలరా అని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆర్థిక లావాదేవీలతోనే వరుస హత్యలు

## హంతకుడు ప్రశాంత్ గురించి

## మీడియాకు వెల్లడించిన ఎస్పీ



**కామారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసును కామారెడ్డి పోలీసులు ఛేదించారు. నిందితుడు ప్రశాంత్‌ను కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఎస్పీ పేర్కొన్న వివరాల మేరకు ఆర్థిక లావాదేవీలతోనే వరుస హత్యలను నిందితుడు చేసినట్లుగా పేర్కొన్నారు. గతంలో తీసుకున్న అప్పును చెల్లించలేక ప్రసాద్ ను నమ్మబలికి తన ఆస్తులను సైతం కాజేసేందుకు హంతకుడు ప్రశాంత్ కుట్రలకు దిగినట్లుగా తెలిపారు. ప్రసాద్ ఆస్తులను తన పేరిట బదలాయించుకున్న తర్వాత ఆ కుటుంబాన్ని హతం చేస్తే అడిగే వారుండరని భావించి తన తల్లి ఒడ్డెమ్మ సహాయంతో ఇదంతా చేసినట్లుగా ఎస్పీ సింధూ శర్మ చెప్పారు. ప్రధాన నిందితుడు ప్రశాంత్‌తో పాటుగా ఒక మైనర్ బాలుడు, మరో ఇద్దరు నిందితులు బానోతు విష్ణు, బానోతు వంశీలను అరెస్టు చేశారు.

### ఎలా హత్యచేశాడంటే?

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి 44కు ఐదు కిలో మీటర్ల దూరంలో డిసెంబర్ 14న హత్యకు గురైన దివ్యాంగురాలైన ఓ యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. లైంగికదాడి చేసి పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. చుట్టుపక్కల సీసీ టీవీలను పరిశీలించగా ఒక అనుమానాస్పద కారును గుర్తించినట్టు తెలిసింది. ఈ కారు నంబర్‌తోపాటు సెల్‌ఫోన్ సిగ్నల్ డాటాను విశ్లేషించగా మాక్లూర్ మండలంలోని ప్రశాంత్ అనే యువకుడికి సంబంధించిన ఆనవాళ్లు బహిర్గతం అయ్యాయి. సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నివ్వెరపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. నిందితుడు చెప్పిన వివరాల మేరకు హత్యా వివరాలు ఇలా ఉన్నాయి.

# జేఎన్- 1 కొవిడ్ వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జేఎన్– 1 కొవిడ్ వేరియంట్‌పై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ సీనియర్ నేత, డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...“దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వాళ్లు ఇంటికే పరిమితం కావాలని సూచించారు. కొత్త వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదు. అప్రమత్తంగా ఉండాలి. గుంపుల్లోకి వెళ్లేటప్పుడు .. ప్రజలు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. వ్యాక్సిన్ తీసుకున్న వారికి కొత్త వేరియంట్‌ను తట్టుకునే శక్తి ఉంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గైడ్ లైన్స్‌ను ప్రజలు తప్పనిసరిగా పాటించాలి. పార్లమెంట్‌లో కలర్ స్ప్రే ఘటన వెనుక కుట్ర కోణముంది. మోదీ ప్రభుత్వాన్ని చులకన చేయటానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారు. నిజాలు బయటకు రాకూడదన్న భయంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో రభస సృష్టిస్తోంది. పాత్రధారులు, కుట్రధారులు ఎవరనేది త్వరలో తెలుస్తోంది. దర్యాప్తు సంస్థలకు ప్రతిపక్షాలు సమయం ఇవ్వాలి. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడం సరైంది కాదు” అని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.



# ప్రజావేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



ఉపాధి హామీ పథకం లో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపు విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని పార్టీలకతీతంగా కూలీలకు లబ్ధి చేకూర్చే విధంగా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. మండల%శీ%లోని అన్ని గ్రామాలకు సంబధించిన 43 అంశాల ఆడిట్ వివరాలు ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ వివరాలు, తెలుసుకొని అందరూ సమన్వయ%శీ%తో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరంలో 100 రోజులపాటు పని లభించే ఉపాధి కూలీలకు రోజుకు 257 రూపాయల కూలి వచ్చే విధంగా పనిని కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు పర్యవేక్షణలోక్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ,అడిషనల్ కలెక్టర్ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ఎంపీడీవో ఏపీవో ఎమ్మార్వో ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండలంలోని రాగన్నగూడెం గ్రామ సర్పంచ్ రాయపర్తి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రెంటాల గోవర్ధన్ రెడ్డి గారి తండ్రి రెంటాల నరసింహా రెడ్డి రెండు రోజుల క్రితం మరణించగా ఈరోజు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి వారి కుటుంబం సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో %రాజా% మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ , సీనియర్ నాయకులు, మండల నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ పాల్గొన్నారు.



# ‘ఇండియా’ కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గే..?

**–హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశ రాజధాని నగరంలోని అశోకా హోటల్‌లో జరిగిన విపక్ష కూటమి ఇండియా నాలుగో సమావేశం ముగిసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ కీలక భేటీలో పార్లమెంటులో చోటుచేసుకున్న ఘటనలతో పాటు రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతలు చర్చించారు. అయితే, ఇండియా కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మమతా బెనర్జీతో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రధాని అభ్యర్థిత్వంపై ఇప్పుడే ప్రకటన చేయొద్దని ఖర్గే వారించినట్లు తెలుస్తోంది. ‘తొలుత సమష్టిగా పోరాడదాం.. ఆ తర్వాత ప్రధాని అభ్యర్థిని నిర్ణయిద్దాం’ అని చెప్పినట్లు సమాచారం.

# సివిల్స్ అభ్యర్థుల ఇంటర్వ్యూల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్–2023 ఇంటర్వ్యూల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 2వ తేదీ నుంచి ఫిబ్రవరి 16వ తేదీ వరకు పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఈ మేరకు యూపీఎస్సీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల మెయిన్ పరీక్షల ఫలితాలను విడుదల చేసిన యూపీఎస్సీ.. తాజాగా ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను ప్రకటించింది. అభ్యర్థుల రోల్ నంబర్, ఇంటర్వ్యూ తేదీ, సమయంతో ప్రత్యేక షెడ్యూల్‌ను రూపొందించింది. సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలకు మొత్తంగా 2,844 మంది అర్హత సాధించగా.. తొలుత 1,026 మంది అభ్యర్థులకు సంబంధించిన ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది. మిగతా అభ్యర్థుల షెడ్యూల్‌ను తర్వాత విడుదల చేయనున్నట్లు యూపీఎస్సీ పేర్కొన్నది. ఇంటర్వ్యూలకు సంబంధించి 1,026 మంది అభ్యర్థులకు త్వరలోనే ఈ–కాల్ లెటర్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు సంస్థ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం నిర్ణయించిన తేదీలు, సమయంలో మార్పు చేయాలన్న అభ్యర్థనలు స్వీకరించబోమని యూపీఎస్సీ స్పష్టంచేసింది. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థుల రవాణా సంబంధిత ఖర్చులను రీయింబర్స్ చేస్తామని వెల్లడించింది. అయితే రైళ్లలో సెకండ్/స్లీపర్ తరగతుల ప్రయాణానికే డబ్బులు చెల్లించనున్నట్లు తెలిపింది.




# హైదరాబాద్‌లో టీఎస్ఎన్ఏబీ ఆకస్మిక తనిఖీలు..

## డ్రగ్స్ ముఠా అరెస్ట్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

న్యూఇయర్ వస్తున్న సందర్భంగా నగరంలో డ్రగ్స్ సరఫరాపై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరాను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. తాజాగా నగరంలో టీఎస్ఎన్ఏబీ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ఏపీకి చెందిన భీమవరం, నెల్లూరు డ్రగ్స్ ముఠాలను అదుపులోకి తీసుకున్నారు. గడిచిన 24 గంటల్లో నగరంలో భారీగా డ్రగ్స్ సీజ్ చేశారు. ఎస్ఆర్ నగర్, చైతన్యపురి, ఫిలింనగర్‌లో పలు ముఠాలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకలే టార్గెట్ డ్రగ్స్ సరఫరా జరుగుతున్న నేపథ్యంలో మూడు పోలీస్ కమిషనరేట్ పోలీసులు మరింతగా అప్రమత్తమయ్యారు. టీ నాబ్ పోలీస్ హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి డ్రగ్స్ సరఫరాపై మరింత దృష్టి సారించారు.

# కబ్జాకు గురవుతున్న ఎదులాబాద్ స్మశాన వాటిక పట్టించుకోని అధికారులు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం 19**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో మెయిన్ రోడ్ అనుకోని ఉన్న స్మశాన వాటికను కబ్జాలు చేస్తున్న పట్టించుకోని అధికారులు కొందరు కబ్జారాయిలు స్మశాన వాటికలు కూడా వదలడం లేదు దుర్మార్గులు రాత్రికి రాత్రి సిమెంటు ప్రహరి గోడలు నిర్మిస్తున్నారు, గ్రామ సెక్రెటరీ సైతం స్మశాన వైటిక వైపు చూడకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు, కాటికాపురులు గ్రామ ప్రథమ పౌరుడు సురేష్ కి స్మశాన వాటికను కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఇకనైనా గ్రామ సెక్రెటరీ దీనిపై చర్యలు తీసుకొని కబ్జా రాయుళ్లపై కేసులు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు..



# నాంపల్లి మండల అన్ని గ్రామాలకు తండాలకు బస్ సౌకర్యం కలిపించాలి

## -బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



స్కూల్ కళాశాల సమయానికి బస్ వచ్చేనట్లయితే పేద విద్యార్థులకి మేలు జరుగుతుంది గ్రామీణ ప్రాంత విద్యార్థు లు పాఠశాలకు రాకపోకలు సాగించేందుకు బస్సులు లేక ఆటోలపై ఆధారపడి పాఠశాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం అని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామీణ నిరుపేద మహిళలు ఈ పథకానికి అర్హులు కాలేక పోతున్నారు కావున తక్షణమే ప్రభుత్వం ప్రతి గ్రామానికి,తండా కి బస్ సౌకర్యం కలిపించాలి. అదే విధంగా బస్ సౌకర్యం లేకపోవడం వల్ల నిరుపేద విద్యార్థులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని ఆటోలలో సామర్యంకి మించి ప్రయాణిస్తున్నారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యం అధిక బస్సు ఫీజులతో విద్యార్థులను దోచు కుంటున్నారు కావున స్కూల్ సమయంలో బస్ ను ఏర్పాటు చేస్తే నిరుపేద విద్యార్థులకు మేలుచేసినవారు అవుతారు. కావున నిరుపేద విద్యార్థులు, మహిళలను దృష్టిలో ఉం చుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం నాంపల్లి మండల అన్ని గ్రామా లకు బస్ సౌకర్యం కల్పించాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# హ్యాట్రిక్ విజేత జనహృదయనేత ఎమ్మెల్యే గాంధీలకి రామయ్య నగర్ వాసుల అభినందనలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రామయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు మరియు కాలనీ వాసులు, బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. శేరిలి ంగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని , నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్, కేటీఆర్, బిఆరెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు,కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపా రు. తెలియచేసారు. మరింత భాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**అక్షితన్యూస్ ఘట్కేసర్**

మంగళవారం 19 ఘట్కేసర్ మండల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘట్కేసర్ పోచారం మున్సిపాలిటీ మరియు ఘట్కేసర్ మండలానికి సంబంధించి 18 మందికి కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మరియు ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి మంగళవారం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి కౌన్సిలర్లు గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వైస్ ఎంపీపీ జంగమ్మ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు...



# అమ్మాయిలు సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాచకొండ షీ టీం సభ్యుడు అలీమోద్దీన్ కోరారు. మండల కేంద్రంలో ని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా కు బానిసలుగా మారి విద్యార్థిని , విద్యార్థులు తమ జీవితాలను ఎలా బలిచేసుకుంటున్నారో అవగాహన కల్పించారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు, చాటింగ్ వంటివి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తాయని అన్నారు. ఆకతాయిల చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సమస్యలు ఎదురయితే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా ఎదురయ్యే ఫలితాల గురించి విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, షీ టీం సిబ్బంది శివలింగం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వినియోగంపై అవగాహన...

## బచ్చన్నపేట సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్.

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేటప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని బచ్చన్నపేట సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్, తెలిపారు. మంగళవారం మండలంలోని సర్పంచ్ కవిత రాజనర్సయ్య, అధ్యక్షతన భారత్ సంకల్ప యాత్ర సంక్షేమ పథకాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాల వినియోగంపై సంకల్పయాత్ర స్క్రీన్ పై చిత్ర ప్రదర్శన నిర్వహించారు . కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ , ప్రధానమంత్రి ఆవాస్ యోజన , ముద్ర లోన్లు , పీఎం ఈజిపి ఉపాధి కల్పన , స్వచ్ఛ భారత్ మిషన్ , స్టాండప్ ఇండియా , ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ పథకం , సుకన్య సమృద్ధి యోజన , జన్ ధన్ యోజన , జీవనజ్యోతి యోజన , రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి , కిసాన్ మాన్ ధన్ యోజన , అటల్ పింఛన్ యోజన , జన ఔషధీ పరియోజన , లాంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండ నాగారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ భరత్ కుమార్, బ్యాంకు సిబ్బంది, ఏఎన్ఎం ప్రణీత, అంగన్వాడీ టీచర్ రజిత, ఆశా వర్కర్ అనిత, మహిళా సంఘాల అధ్యక్షులు సిఏలు తదితరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలను కులగొట్టడం న్యాయం కాదు ఆలోచించండి జోనల్ కమిషనర్ సారు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలోని అక్రమ కట్టడాలను నిన్నటి నుండి కూల్చివేత చేస్తున్నారని పలు పత్రికలలో చూసి తెలుసుకున్నాను ఇట్టి అక్రమ కట్టడాలు కట్టడం తప్పే కానీ ఇన్ని దినాలు తమరి అధికారులు అక్రమ నిర్మాణాలు చేసేవారిని ఏమి చేయకుండా ఇప్పుడు అకస్మాత్తుగా వెళ్లి అక్రమ నిర్మాలను కూలగొడుతుంటే చాలామంది ప్రజలకు నష్టం జరిగే ప్రమాదం ఉన్నది కావున ఇట్టి అక్రమ కట్టడాలను ఏ దశలో ఉంటే ఆ దశలో నిలిపివేసి దాదాపు 80% పూర్తి అయిన నిర్మాణాలను ప్రభుత్వానికి తెలియపరచి వాటికి ఏదైనా డబ్బులు కట్టించుకొని రెగ్యులరైజ్ చేసే విధంగా చూడాలి ఇప్పుడు మొదటి దశలో ఉన్న అక్రమ కట్టడాలను నిలిపివేసి అనుమతులు లేని భవనములు నిర్మిస్తే చర్యలు తప్పవు అని తెలియపరచి మునుముందు అక్రమ కట్టడాలు జరగకుండా తమరి సిబ్బందిని పెంచి ప్రతిరోజు రిపోర్ట్ తీసుకొని నిబంధనలు అతిక్రమించ కుండా ప్రజలకు న్యాయం చేయగలరు కావున ఇట్టి విషయాలను ప్రభుత్వానికి తెలియపరచి ముఖ్యమంత్రి కి కూడా తమరు తెలియపరచి అనుకూలమైన నిర్ణయం తీసుకునేలా చూడమని తమరి ద్వారా ముఖ్యమంత్రిని కోరడం జరుగుతుంది అమాయక ప్రజలు తెలిసో తెలవకునో ఈరోజు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకున్నారు ఇట్టి వాటిని తమరు కులగొడితే చాలా పుడ్చలేని నష్టం ఏర్పడే సమస్య ఉంది. చాలామంది ప్రజలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది కావున తమరు ఒక్కసారి ఆలోచించగలరని ప్రజల తరపున ప్రజల కోసం కోరడం జరుగుతుంది మిద్దెల మల్లారెడ్డి ఈ సంధర్భంగా తెలిపారు.

# నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి: సిపిఐ

**అక్షిత, చిట్యాల :**

నల్లగొండ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగం, బి.వెల్లంల ప్రాజెక్టు, ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల తాగునీటి సమస్యను తీర్చాలని కోరారు టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీలను తిరిగి పునరుద్ధరణ చేసి అఖిలపక్ష కమిటీల ద్వారా భూ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగ సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు బోలుగురి లింగయ్య, మేకల బిక్షం, రావుల చిన్న వెంకన్న, దామనూరి అంజయ్య పాల్గొన్నారు..



# అక్రమ షెడ్లపై అధికారుల చర్యలు లేవా ?,



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

అక్రమ నిర్మాణాలను నిరోదిస్తాం, అరికడతాం అని తరుచు చెప్పే అధికారులు మాటల్లో చెప్పేది ఒకటైతే, చేసేది మరోటి ఉంటది అన్న దాని నికి నిదర్శనం ఈ పక్కా ఉదాహరణ. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సర్కిల్ అఫీస్ ఎదురుగా సుదర్శన్ నగర్ కాలనీ జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయానికి ఎదురు రోడ్డులో రెండు షెడ్లు నిర్మిస్తున్నా అధికారులకు కన్పించడం లేదా లేకపోతే అమ్యామ్యాలతో కళ్ళుమూసుకొని కూర్చున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. ఓ బి.ఆర్. ఎస్ నాయకుడు ఈ అక్రమ షెడ్ నిర్మాణానికి అధికారుల కి మధ్యవర్తిగాఉండి పనులు చక్క బెడుతున్నట్టు గా బోగట్టా, అవినీతి లో నిండా ము నిగాము వీటి వల్ల మాకు కొత్తగా ఒరిగేదెముందనుకునే అవినీతి అధికారులకు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆంజనేయ స్వామికి ఘనంగా అభిషేకాలు ఆకు పూజ



**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో లో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు సింధూర పూజ ఆకు పూజతో పాటు ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు భక్తులు ఘనంగా నిర్వహించారు ఇట్టి అభిషేకాలు చేయించిన వారు ప్రముఖ ఎన్నారై నారపరాజు లక్ష్మీనారాయణ అమూల్య మేఘన హర్షిని స్వామివారికి పూజా సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ జూకూరి అంజయ్య ప్రముఖ ఎన్నారై నారపరాజు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హిందూ దేవాలయాల అభివృద్ధికి దైవ కార్యక్రమాలకు అందరు సహకరించాలని వారు కోరారు భక్తులు పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం భక్తుల సహకారంతో 75 వ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు తిరపయ్య పుల్లయ్య చారి కృష్ణమూర్తి బ్యాటరీ చారి వి రామారావు నెహ్రూ పుల్లారావు ఆలయ అర్చకులు వెంకటకృష్ణ రంగు శిరీష లక్ష్మి సుష్మ ఇందిరా భక్తులు మరియు అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాముల మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి..



**నేరేడుచర్ల, అక్షిత న్యూస్:**

ప్రజల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారి డా. కోటాచలం అన్నారు. నేరేడు చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా కొటాచలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని తెలియజేశారు. అంతేకాకుండా వైద్యాధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఫార్మసీ స్టోర్ రూమ్, ల్యాబ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పున్నా నాగిని, హోమియో క్లినిక్ అధికారి ఆర్ శృతి, సిహెచ్ఓ ఎస్ శ్రీనివాస్, సూపర్వైజర్ డి శ్యాంసుందర్, పి జయమ్మ, యుడిసి శ్రీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్లు జగదీశ్వర్, ఫార్మసిస్టులు హేమలత, నర్సింగ్, రమాదేవి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మానవాళి పట్ల ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్



సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ అనేక ఆవిష్కరణలు వెలుగుచూస్తున్నాయి. ఇవి రెండు వైపులా పదునున్న కత్తి వలె మానవాళికి ప్రయోజనం చేకూరుస్తూనే ప్రమాదకారిగానూ పరిణమిస్తున్నాయి. 20వ శతాబ్దంలో ఆవిష్కరించిన ప్లాస్టిక్ కూడా ఆ కోవలోనిదే. నిత్య జీవితంలో భాగమైపోయిన ప్లాస్టిక్ రోజురోజుకు మానవాళి పట్ల ప్రాణాంతకంగా మారుతున్నది.మానవుడి దైనందిన జీవితంలో ప్లాస్టిక్ భాగమైపోయింది. సాంకేతికత సాయంతో మనకు మరింతగా చేరువైన నానో ప్లాస్టిక్, మైక్రోప్లాస్టిక్ మన ప్రాణాలను హరిస్తున్నాయి. కంటికి కనిపించని పరిమాణంలో ఉండే ఇవి నీరు, ఆహారంలో కలిసిపోయి అక్కడి నుంచి మన శరీరంలోకి చేరుతున్నా యి. తాజాగా వెలుగుచూసిన ఓ పరిశోధనలో మన రక్తంలోనూ నానో ప్లాస్టిక్ ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. మెదడులోకి చొచ్చుకుపోయి నాడీ వ్యవస్థను ప్లాస్టిక్ దెబ్బతీస్తున్నట్లు అందులో తేలింది. అతి సూక్ష్మ రూపంలో ఉండే ఇవి రక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి.మెదడులోకి చొచ్చుకుపోయిన నానో ప్లాస్టిక్ పార్కిన్సన్ వ్యాధికి కారకమవుతుండటం ఆందోళన కలిగించే విషయం. వాతావరణంలో ఉండే నానో ప్లాస్టిక్ పదార్థాలు ఆల్ఫా సినుక్లిన్ అనే ప్రొటీన్‌తో సంకర్షణ జరుపుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్‌కు ఉపయోగపడే ఇవి క్రమంగా పార్కిన్సన్ వ్యాధిగా రూపాంతరం చెందేలా దోహదం చేస్తున్నాయి. పార్కిన్సన్ అనేది ప్రపంచవ్యాప్తంగా అతివేగంగా విస్తరిస్తున్న నాడీ సంబంధిత రుగ్మత. కదలికలను నియంత్రించే నాడీ కణాలను ఈ వ్యాధి నాశనం చేస్తుంది. దీనివల్ల క్రమంగా నాడీ వ్యవస్థ పని చేయడం మానేస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం 2019లో ప్రపంచవ్యాప్తంగా 85 లక్షల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్టు తేలింది. అయితే 25 ఏండ్లలో పార్కిన్సన్ బాధితుల సంఖ్య రెట్టింపు కావడం ఆందోళన కలిగించే విషయం. 2019 నాటికి పార్కిన్సన్ కారణంగా సుమారు 58 లక్షల మంది వైకల్యం బారినపడ్డారు. 2000తో పోలిస్తే ఇది 81 శాతం అధికం కావడం గమనార్హం. అదే సమయంలో మరణాలు కూడా భారీగా పెరిగాయి.2019 నాటికి ఈ వ్యాధితో 3,29,000 మంది మృతిచెందారు. 2000తో పోలిస్తే 100 శాతం అధిక మరణాలు నమోదయ్యాయి. మన దేశంలోనూ పార్కిన్సన్‌తో బాధపడుతున్నవారు లక్షల మంది ఉన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే చైనాలో ఈ వ్యాధి బాధితులు ఎక్కువ మంది ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి.పార్కిన్సన్ వ్యాధి వేగంగా విస్తరిస్తున్నా.. ఆయా దేశాలు దీనిపై అంతగా దృష్టి సారించడం లేదు. అందుకే క్రమంగా ఈ వ్యాధి ప్రాణాంతకంగా మారుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం, చికిత్స అందకపోవడం తదితర కారణాల వల్ల అనేకమంది మృత్యువాతపడుతున్నారు. ముందుగానే వ్యాధిని గుర్తించకపోవడం, సరైన సమయంలో చికిత్స అందకపోవడం మరణాలకు కారణం. తక్కువ ఆదాయం కలిగిన దేశాల్లో న్యూరాలజిస్టులు చాలా తక్కువ సంఖ్యలో ఉండటం ఆందోళనకరం. ఈ దేశాల్లో ప్రతి లక్ష మంది జనాభాకు 0.03 మంది న్యూరాలజిస్టులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. అధిక ఆదాయం కలిగిన దేశాల్లో ప్రతి లక్ష మందికి 4.75 మంది న్యూరాలజిస్టులు ఉన్నారు.యావత్ ప్రపంచంలో సమస్త మానవాళి అనారోగ్యం బారిన పడుతున్నా.. ప్లాస్టిక్ వాడకం తగ్గడం లేదు. ఏటా దీని వినియోగం పెరుగుతూనే ఉన్నది. హానికరమైన ఈ ప్లాస్టిక్‌ను ప్రభుత్వాలు నిషేధిస్తున్నట్టు ప్రకటనలు చేస్తూ చేతులు దులుపుకొంటున్నాయి. సరైన రీతిలో చర్యలు చేపట్టకపోవడంతో ప్లాస్టిక్ పెనుభూతంగా మారుతున్నది. 2021 లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయ్యింది. ఈ మొత్తం కొంతకాలానికి ప్లాస్టిక్ వ్యర్థాలుగా మారి వాతావరణంలో కలిసిపోయి మానవాళికి ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉన్నది.

## వచ్చే వారంలో ఐపిఒకు 11 సంస్థలు

ముంబయి :

స్టాక్ మార్కెట్ల ద్వారా నిధులు సమీకరించడానికి కంపెనీలు వరుస కడుతున్నాయి. వచ్చే వారం ఏకంగా 11 కంపెనీలు ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నాయి. వీటిలో ముత్తూట్ మైక్రోఫిన్, మోతీసన్స్ జువెలర్స్, హ్యాపీ ఫోర్జింగ్స్, సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్, ముఫ్తీ జీన్స్, అజాద్ ఇంజినీరింగ్ తదితర సంస్థలున్నాయి. ఆయా సంస్థలు తొలిసారి స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కానున్నాయి. ఎస్ఎంఇ సెగ్మెంట్‌లోనూ నాలుగు కంపెనీలు ఇష్యూకు రానున్నాయి. ముత్తూట్ పప్పాచాన్ గ్రూప్‌నకు చెందిన ముత్తూట్ మైక్రోఫిన్ రూ.960 కోట్ల నిధుల కోసం డిసెంబర్ 18న ఐపిఒకు వస్తోంది. ఐపిఒలో విక్రయిస్తున్న షేర్లను క్యూఐబిలకు 55 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, ఎన్ఐఐలకు 15 శాతం చొప్పున కేటాయించారు. ఆటోమొబైల్ రంగంలో విడిభాగాల తయారు చేసే హ్యాపీ ఫోర్జింగ్స్ లిమిటెడ్ ఇష్యూ డిసెంబర్ 19న ప్రారంభం కానుంది. ముఫ్తీ జీన్స్ తయారీ సంస్థ క్రెడో బ్రాండ్స్ మార్కెటింగ్ లిమిటెడ్ డిసెంబర్ 19న ఐపిఒకు వస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఇంజినీరింగ్, ఏరోస్పేస్ విడిభాగాల తయారీ సంస్థ అజాద్ ఇంజినీరింగ్ ఇష్యూ డిసెంబర్ 20న ప్రారంభమై 22 ముగియనుంది. ఈ ఐపిఒ ద్వారా రూ.740 కోట్లు సమీకరించాలని ఆ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ముంబయికి చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ డిసెంబర్ 18న ఇష్యూకు వస్తోంది.




# మీడియాపై అదాని, అంబాని గుత్తాధిపత్యం



### అంతకంతకూ పెట్టుబడుల విస్తరణ
### తాజాగా 'ఐఎఎన్ఎస్' అదాని వశం
### డిస్నీ ఇండియా కొనుగోలుకు అంబాని కసరత్తు

న్యూఢిల్లీ :

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితులుగా పేరొందిన అదానీ గ్రూపు అధినేత గౌతమ్, రిలయన్స్ గ్రూపు సంస్థల అధినేత ముకేష్ అంబానీ ప్రసార మాధ్యమాలు, మీడియా రంగాలపై పట్టు బిగిస్తున్నారు. జాతీయ స్థాయి వార్తా సంస్థలను, వార్తా ఏజెన్సీలను, వినోద పరిశ్రమలనూ ఒక్కొటక్కటిగా స్వాధీనం చేసుకుంటూ గుత్తాధిపత్యం సాగిస్తున్నారు. తాజాగా ఐఎఎన్ఎస్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ న్యూస్ ఎజెన్సీలో మెజారిటీ వాటాలను కొనుగోలు చేసి అదానీ గ్రూపు స్వాధీనం చేసుకుంది. ఇదే విషయాన్ని అదాని ఎంటర్‌ప్రైజెస్ శనివారం రెగ్యూలేటరీ సంస్థలకు వెల్లడించింది. గతేడాది మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే క్వింటిలియన్ బిజినెస్ మీడియాను కొనుగోలు చేసి మీడియా రంగంలోకి ప్రవేశించిన అదాని.. ఇటీవల ఎన్‌డిటివిని ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎన్‌డిటివిలోని 65 శాతం మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. ఇప్పుడు అదాని గ్రూపు సంస్థల్లో ఒక్కటైన ఎఎంజి మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా ఐఎఎన్ఎస్‌లో 50.5 శాతం వాటాను కొనుగోలు చేసింది. కాగా.. ఎంత మోత్తానికి ఈ వాటాను స్వాధీనం చేసుకున్నారనేది వెల్లడించకపోవడం గమనార్హం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో ఐఎన్ఎస్ ఆదాయం రూ.11.86 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు డిస్నీ ఇండియాను స్వాధీనం చేసుకోవడానికి ముకేష్ అంబానికి చెందిన రిలయన్స్ ఇండిస్ట్రీస్ వేగంగా కసరత్తు చేస్తోంది. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, డిస్నీ హాట్‌స్టార్ ఇండియా సంస్థల విలీనంపై వచ్చే ఏడాది జనవరి నాటికీ ప్రకటన వెలువడే వీలుంది. ఒప్పందం ఖరారు అయితే డీస్నిలో రిలయన్స్ వాటా 51 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం డిస్నీకి చెందిన స్టార్ ఇండియాకు 77 న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్ ఛానళ్లు ఉండగా.. వయాకామ్‌కు 38 ఛానళ్లు ఉన్నాయి. డిస్నీకి డిస్నీ హాట్‌స్టార్, రిలయన్స్‌కు జియో సినిమా స్ట్రీమింగ్ వేదికలు ఉన్న విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో యారీ

### నగర ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంఘం భాగస్వామ్యంతో పరిచయమైన మరో రైడ్-బుకింగ్ యాప్

హైదరాబాద్,

హైదరాబాద్‌కు సోమవారం మరో రైడ్-బుకింగ్ యాప్ 'యారీ' పరిచయమైంది. అయితే ఇప్పటికే ఉన్న ఓలా, ఉబర్, రాపిడో వంటి రైడ్-బుకింగ్ యాప్స్‌కు పోటీగా నగరంలోని ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంఘం ద్వారా దీన్ని తీసుకురావడం విశేషం. కాగా, కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) ప్రోటోకాల్స్‌పై ఈ యాప్‌ను నిర్మించారు.హైదరాబాద్‌లోని 20వేలకుపైగా ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు యారీలో భాగస్వాములు కావడం గమనార్హం. ఈ క్రమంలోనే ఇతర నగరాల్లో కూడా ఈ సేవల్ని ప్రారంభించే దిశగా వెళ్తున్నట్టు యారీ వ్యవస్థాపకుల్లో ఒకరు, సీఈవో హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయా నగరాల్లోని ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంఘాలతో చర్చిస్తున్నట్టు ఓ ప్రకటనలో ఆయన చెప్పారు. 'డ్రైవర్ల కోసం డ్రైవర్లతో ఏర్పాటైనదే ఈ యారీ. ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల సంక్షేమం కోసం, వారికి శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా, వారి వ్యాపార, ఆదాయ మార్గాల రక్షణార్థం యారీ యాప్‌ను అభివృద్ధి చేశాం. డ్రైవర్లు ఎవరికీ కమీషన్లు ఇవ్వనక్కర్లేదు. ప్రయాణీకులకూ విశ్వసనీయమైన, ప్రయోజనకరమైన సేవలు అందుతాయి' అని హరిప్రసాద్ అన్నారు.

### అన్నివిధాలా అండగా..

డ్రైవర్లకు, వారి కుటుంబాలకు బీమా, న్యాయపరమైన సహాయం కూడా అందిస్తామని హరిప్రసాద్ ఈ సందర్భంగా వివరించారు. తమ




యాప్ సేవలకుగాను నామమాత్రపు ఫీ తీసుకుంటామన్నారు. రాబోయే 6 నెలల్లో దేశవ్యాప్తంగా 20 లక్షలకుపైగా కస్టమర్లు, లక్షకుపైగా డ్రైవర్లే లక్ష్యంగా ముందుకెళ్లనున్నట్టు చెప్పారు. యారీ డ్రైవర్లకు వారికి అనువైన సమయంలోనే పనిచేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, మొబైల్ నెంబర్ సాయంతో యారీ పార్ట్‌నర్ యాప్‌ను ఆటో, ట్యాక్సీ డ్రైవర్లెవరైనా ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని హరిప్రసాద్ వివరించారు. ప్రయాణికులు ఉచితంగానే ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి యారీ రైడ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# దూసుకెళ్తున్న పిఎస్‌యుల షేర్లు

### దిగ్గజ కార్పొరేట్ల కంటే మెరుగు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డ్ గరిష్టాలను చేరగా.. ఆ క్రమంలోనే పిఎస్‌యుల స్టాక్స్‌కు డిమాండ్ నెలకొంది. డిసెంబర్ 15 నాటికి సెన్సెక్స్ 71,000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. మార్కెట్ల ర్యాలీలో టాటా, అంబానీ, అదానీ కంపెనీల కంటే ప్రభుత్వ రంగ సంస్థలు ప్రధాన పాత్ర పోశించడం విశేషం. ముఖ్యంగా సెన్సెక్స్ 60వేల పాయింట్ల నుంచి 70వేల పాయింట్లకు మధ్యన ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ప్రభుత్వ రంగ సంస్థల మార్కెట్ విలువ రెట్టింపు అయ్యింది. ఈ మధ్యకాలంలో పిఎస్‌యుల మార్కెట్ విలువ రెట్టింపై డిసెంబర్ 14 నాటికి రూ.46.4 లక్షల కోట్లకు చేరింది. వీటి విలువ 129 శాతం ఎగిసింది. ఇదే సమయంలో అదానీ గ్రూప్ కంపెనీల విలువ 46.9 శాతం పెరిగి రూ.14.37 లక్షల కోట్లను చేరింది ముకేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ సంపద 10.3 శాతం పెరిగి రూ.18.61 లక్షల కోట్లుగా నమోదయ్యింది. టాటా గ్రూప్ సంస్థలు విలువ 33.7 శాతం వృద్ధితో రూ.27.40 లక్షల కోట్లకు ఎగబాకింది. వీటిలో అన్నింటికంటే అధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్కెట్ విలువ విలువ రూ.5.78 లక్షల కోట్లకు చేరుకుంది. తర్వాత స్థానంలో రూ.5.5 లక్షల కోట్లతో ఎల్ఐసి నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, పవర్‌గ్రిడ్ సంస్థలున్నాయి. గడిచిన ఒక్క నెలలోనే ఎల్ఐసి షేర్ 30 శాతం పెరిగి రూ.800 చేరువలో నమోదయ్యింది. ఈ ఏడాదిలో ఇదే గరిష్ట స్థాయి కావడం విశేషం. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 969.55 పాయింట్లు లేదా 1.37 శాతం పెరిగి 71,484కు చేరింది. ఐటి, పిఎస్‌యు స్టాక్స్ ప్రధాన మద్దతును అందించాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 274 పాయింట్లు లాభపడి 21,457 గరిష్ట స్థాయి వద్ద ముగిసింది.



# క్యూ కడుతున్న ఐపీవోలు..

## ఈ వారం అరడజనుకు పైగా పబ్లిక్ ఆఫర్లు




**ముంబై,**

ఆల్‌టైమ్ రికార్డుస్థాయిలో స్టాక్ మార్కెట్ ట్రేడవుతున్న తరుణంలో సొమ్ము చేసుకునేందుకు తొలి పబ్లిక్ ఆఫర్లు (ఐపీవోలు) క్యూ కట్టాయి. ఇటీవల లిస్టయిన టాటా టెక్నాలజీస్, ఐఆర్‌ఈడీఏలు వాటి ఐపీవో ధరకు మూడు, నాలుగు రెట్లు పెరిగిన నేపథ్యంలో ఆఫర్లకు సబ్‌స్క్రయిబ్ చేయాలన్న ఆసక్తి సైతం ఇన్వెస్టర్లలో నెలకొనడంతో హడావుడిగా కంపెనీలు ఐపీవోలును తెచ్చేస్తున్నాయి. ఈ వారంలోనే అరడజనుకుపైగా సిద్ధంకాగా, సోమవారమే మూడు ప్రారంభమయ్యాయి. మరికొన్ని మంగళ, బుధవారాల్లో మొదలవుతున్నాయి. వివరాలు..జైపూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆభరణాల కంపెనీ మోతిసన్స్ జ్యువలర్స్ పబ్లిక్ ఆఫర్ డిసెంబర్ 18న ప్రారంభమయ్యిం ది. ఐపీవోలో రూ.151 కోట్ల సమీకరించి, ఆ మొత్తాన్ని రుణ చెల్లింపులకు, వర్కింగ్ క్యాపిటల్, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోవాలన్నది కంపెనీ ప్రతిపాదన. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.36 కోట్లు సమీకరించింది. ఒక్కో షేరును రూ.55 ధర వద్ద యాంకర్ ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారు.

### ముత్తూట్ మైక్రోఫిన్

ముత్తూట్ గ్రూప్ సూక్ష్మ రుణ వితరణ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ రూ.960 కోట్ల సమీకరణకు ఐపీవో తీసుకొచ్చింది. ఇందులో రూ.760 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను జారీచేస్తుండగా, రూ.200 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఒక విదేశీ ఫండ్, ప్రమోటర్లు విక్రయిస్తున్నారు. డిసెంబర్ 18న ప్రారంభమైన ఈ ఐపీవో ధర రూ.277-291 శ్రేణిగా నిర్ణయించారు.

### సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్

ముంబై కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రియల్టీ కంపెనీ సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ ఐపీవో డిసెంబర్ 18న మొదలయ్యింది. ఒక్కో షేరకు రూ.340-360 ధరల శ్రేణితో రూ.రూ.400 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను ఆఫర్ చేస్తున్నది. ఇందులో ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 120 కోట్లు సమీకరించింది. ఈ మొత్తాన్ని రుణ చెల్లింపులకు, సబ్సిడరీల కొనుగోలు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని కంపెనీ ప్రతిపాదించింది.ఆటో విడిభాగాల తయారీ కంపెనీ హ్యాపీ ఫోర్జింగ్స్ రూ. 1,008 కోట్ల సమీకరణకు పబ్లిక్ ఆఫర్ జారీచేస్తున్నది. డిసెంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే ఈ ఐపీవోకు షేరు ధరను రూ. 808-850 శ్రేణిగా నిర్ణయించారు. రూ.400 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, 71.6 లక్షల షేర్లను ప్రమోటర్లు, ఇతర ఇన్వెస్టర్లు ఆఫర్ ఫర్ సేల్‌గా విక్రయిస్తున్నారు. తాజా ఈక్విటీ ద్వారా కంపెనీ సమీకరించిన నిధుల్ని పరికరాల కొనుగోలుకు, రుణ చెల్లింపులకు, ఇతర కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించాలని కంపెనీ ప్రతిపాదించింది.

### క్రెడో బ్రాండ్స్

డెనిమ్ బ్రాండ్ ముఫ్టిని మార్కెట్ చేస్తున్న క్రెడో బ్రాండ్స్ మార్కెటింగ్ ప్రమోటర్లు, ప్రస్తుత షేర్‌హోల్డర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో రూ. 550 కోట్ల షేర్లను విక్రయించేందుకు ప్రతిపాదించిన ఐపీవో డిసెంబర్ 19న ప్రారంభమవుతుంది. దేశంలో మిడ్-ప్రీమియం, ప్రీమియం క్యాజువల్ మెన్స్ వేర్ మార్కెట్లో క్రెడో బ్రాండ్స్ ప్రాచుర్యం సంపాదించింది. షేరుకు రూ.266-280 ధరల శ్రేణితో ఈ కంపెనీ ఐపీవో జారీ అవుతున్నది.

### ఆర్‌బీజడ్ జ్యువెల్లర్స్

బీ2బీ, రిటైల్ జ్యువెల్లరీ వ్యాపారం చేస్తున్న ఆర్‌బీజడ్ జ్యువెల్లర్స్ జారీచేస్తున్న ఐపీవోలో ఒక కోటి షేర్లను ఆఫర్ చేస్తున్నది. షేరుకు రూ.95-100 శ్రేణిలో ఆఫర్‌కు ధర నిర్ణయించారు. డిసెంబర్ 21న ఐపీవో ప్రారంభమై 21న ముగుస్తుంది. ఆఫర్ ద్వారా సమీకరించే నిధుల్ని వర్కింగ్ క్యాపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని కంపెనీ ప్రతిపాదించింది.

### అజాద్ ఇంజనీరింగ్

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అజాద్ ఇంజనీరింగ్ ఐపీవో డిసెంబర్ 20న జారీకానుంది. రూ.740 కోట్ల సమీకరణకు ప్రతిపాదించిన ఈ ఐపీవోకు ధరను రూ.499-524 శ్రేణిగా నిర్ణయించారు. రూ.500 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లు, ఇతర ఇన్వెస్టర్లు ఆఫర్లో విక్రయిస్తుండగా, రూ. 240 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీ తాజాగా జారీచేస్తున్నది. తాజా ఈక్విటీ ద్వారా సమీకరించే నిధుల్ని విస్తరణకు, రుణ చెల్లింపులకు ఉద్దేశించారు.




# ఆత్మహత్యలను నివారిద్దాం!

డిసెంబర్ నెల వచ్చిందంటే విద్యార్థుల్లో పరీక్షల గురించిన ఆందోళన మొదలవుతుంది. ఒకవైపు సిలబస్ పూర్తి చేసే హడావుడిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులుంటారు. మరోవైపు వివిధ ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్లు విడుదలవుతుంటాయి. ఇంకోవైపు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు వసూలు చేసుకునే పనిలో ఉంటాయి. ర్యాంకులు, మార్కుల ఒత్తిడిలో విద్యార్థులు నలిగిపోతుంటారు. ఫలితంగా వారు తీవ్ర నిరాశతో ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. ఓడిపోవడం తప్పు కాదు. విజయానికి అది ఓ మెట్టు మాత్రమే. కానీ మారుతున్న కాలానికి తగ్గట్టుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక, వ్యక్తిగత, మానసిక..ఇలా అనేక కారణాలతో మరికొందరు తనువు చాలిస్తున్నారు. అయితే బతికి సాధించాలే తప్ప, ఆత్మహత్యలతో ఎలాంటి ప్రయోజనం ఉండదు. అంతేకాదు వారి మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలు కూడా అంధకారమవుతాయి.

పరిశోధకుల అధ్యయనం ప్రకారం.. ఎవరైతే తాను ఇక బతకడం వృథా అని, పదే పదే ఆత్మహత్యల గురించి మాట్లాడుతారో, తమకు తామే హాని చేసుకోవడానికి యత్నిస్తారో వారిలో ఆత్మహత్య ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి. అటువంటి వారు ఎక్కువగా ఒంటరితనాన్ని ఇష్టపడుతారు. ప్రతి సందర్భంలోనూ చికాకుపడుతుంటారు. ఇతరులతో మాట్లాడకుండా ఏకాకిగా ఉండాలనుకుంటారు. తాము చేసే ప్రతి పనిలోనూ అసంతృప్తిగా ఉండటం, నిద్రలేమితో బాధపడటం, జీవితంలో తనకు కావాల్సింది ఏదీ దక్కలేదని పదే పదే ప్రస్తావించడం లాంటి లక్షణాలు కనిపిస్తే ఆ వ్యక్తులు ఆత్మహత్య చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మానసిక వైద్యనిపుణులు చెప్తున్నారు. మరికొందరు మీడియా ప్రభావంతో తాత్కాలిక ఆకర్షణకులోనై, ప్రేమ పేరుతో భావోద్వేగాలతో, తాము అనుకున్నది పొందలేకపోతే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.కరోనా కారణంగా విద్యార్థులు చాలాకాలం చదువులకు దూరంగా ఉన్నారు. దాంతో పరోక్షంగా పిల్లలపై ఒత్తిడి పెరిగింది. చాలామంది ప్రాథమిక అంశాలు కూడా మరిచిపోయారు. ఇప్పుడిప్పుడే విద్యార్థులు గాడినపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్తున్న దాని ప్రకారం 15 నుంచి 19 ఏండ్ల వయస్సు గల యువతలో మరణానికి నాలుగో ప్రధాన కారణం ఆత్మహత్య అని తెలుస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ఏటా 7 లక్షల మందికి పైగా ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇందులో 77 శాతం కేసులు తక్కువ, మధ్య ఆదాయ దేశాల నుంచి ఉంటున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకారం, చాలామంది ప్రజలు పురుగుమందులు తాగి, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నారు. అయితే, ఇటువంటి ఆత్మహత్యలను నియంత్రించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్తున్నది. ఆత్మహత్యలను నియంత్రించాలంటే విద్యాలయాల్లో మానసిక నిపుణులను నియమించాలి. వారిచేత విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇప్పించాలి. కొన్ని సమయాల్లో కొన్ని కోర్సులకే డిమాండ్ ఉంటుంది. విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి వాటిని నేర్చుకుంటారు. తీరా నేర్చుకున్నాక వాటితో ఉపాధి అవకాశాలు రాకుండా పోతాయి. వివిధ కోర్సులకు సమాన అవకాశాలు ఉండేవిధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. విద్యార్థులతో తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయం గడపాలి. వారి అవసరాలను, ఇబ్బందులను తెలుసుకోవాలి. మార్కులే ప్రామాణికంగా కాకుండా వారికి విభిన్న రంగాల్లో రాణించేలా శిక్షణ ఇప్పించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు ఉమ్మడిగా ఆత్మహత్యల నివారణకు కృషిచేయాలి.



## 'మేకర్ ఫెయిర్ విజయవంతం'



**హైదరాబాద్**

తెలంగాణ యువతలో సృజనాత్మక సామర్థ్యాన్ని పెంపొందించడంలో మేకర్ ఫెయిర్ హైదరాబాద్ కీలకపాత్ర పోషించిందని ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్ అన్నారు. టీ వర్క్స్‌లో రెండు రోజులపాటు జరిగిన మేకర్ ఫెయిర్ హైదరాబాద్ విజయవంతమైందని, యువత నుంచి విశేష స్పందన వచ్చిందని తెలిపారు. గ్లోబల్ మేకర్ ఉద్యమానికి అనుగుణంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి 30వేల మందికిపైగా తయారీ రంగంలో ఆసక్తి ఉన్నవారు హాజరయ్యారని చెప్పారు. మేకర్లతో రౌండ్ టేబుల్ చర్చలు జరిగాయని పేర్కొన్నారు.కాగా, సరికొత్త ఆవిష్కరణలకు తెలంగాణ ఎంతో అనుకూలంగా ఉందని.. ఇంజినీరింగ్, డిజైనింగ్, టెక్నాలజీ వర్క్‌షాప్‌లలో ప్రయోగాలు చేస్తూ ఔత్సాహికులు ఎంతో అనుభవాన్ని గడించారన్నారు. ఇదిలావుంటే టీ వర్క్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన 18 మీటర్ల పొడవైన మస్కట్ అందరినీ ఆకట్టుకుందన్నారు. టీ వర్క్స్ సీఈవో ఆనంద్ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'మేకర్ ఫెయిర్ హైదరాబాద్ ఈవెంట్‌లో సరికొత్త ఆవిష్కరణలు చేయాలన్న పట్టుదలతో ఉన్నవారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీ వర్క్స్ అంటేనే కొత్త వస్తువుల నమూనాల తయారీకి కేంద్రం. అలాంటిచోట ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో వేలాదిమంది ఎంతో ఆసక్తిగా వచ్చి తమ ఆలోచనలకు అనుగుణంగా కొత్త వస్తువుల తయారీలో భాగస్వాములుగా నిలిచారు' అన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**విజయవాడ :**

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివా సరావు అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. అంగన్వాడీల కోరికలు న్యాయమైనవని అన్నారు. 13 వేల 5 వందల రూపాయల వేతనం ఇస్తూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కా చెల్లమ్మలకు అండగా ఉంటామని సీఎం జగన్ చెబుతారు దానికి విరుద్ధంగా ప్రజాప్రతినిధులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని ధ్వజమెత్తారు. బబ్బిలి ఎమ్మెల్యే తక్షణం అంగన్వాడీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు గొట్టడం చట్ట విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వ అధికారులు బలవంతంగా అంగన్వాడీ కేంద్రాలను తెరుస్తున్నారని అన్నారు. సచివాలయ సిబ్బందిని ఉపయోగించుకుని అంగన్వాడీ కేంద్రాలు నడపడం సాధ్యం కాదని చెప్పారు. తక్షణం అంగన్వాడీ ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని%ొా% ప్రస్తుతం ఇస్తున్న జీతాలు సరిపోవడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజలు స్వాధీనం చేసుకుంటే ఊరుకుంటారా ? అని ప్రశ్నించారు. మరి అంగన్వాడీ కేంద్రాలు ఎలా స్వాధీనం చేసుకుంటారు ? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో రాష్ట్ర ఎంపీ లు గళమెత్తాలని పిలుపునిచ్చారు. దీనిపై అందరు ఎంపీ లకు లేఖలు రాశామని శ్రీనివాసరావు తెలిపారు.

## ఎనిమిదో రోజు కొనసాగుతోన్న అంగన్వాడీల సమ్మె

**అమరావతి :**

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. రోజురోజుకూ ఆందోళన తీవ్రరూపం దాల్చుతోంది.




కాజులూరు (కాకినాడ) : మండల కేంద్రమైన కాజులూరు పంచాయతీ కార్యాలయం వద్ద గత ఏడు రోజులుగా అంగన్వాడీలు నిరసన దీక్ష చేస్తుండగా ఏడవ రోజు దీక్ష శిబిరం వద్ద వంట వార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# జ్ఞానవాపి మసీదు కేసు : మసీదు కమిటీ పిటిషన్‌లను తిరస్కరించిన అలహాబాద్ హైకోర్టు



**అలహాబాద్ :**

జ్ఞానవాపి కేసులో మసీదు కమిటీ దాఖలు చేసిన అన్ని పిటిషన్‌లను అలహాబాద్ హైకోర్టు మంగళవారం తిరస్కరించింది. ఈ కేసుపై విచారణను ఆరు నెలల్లోగా ముగించాలని వారణాసి కోర్టుని ఆదేశించింది. ఈ కేసు దేశంలోని రెండు ప్రధాన కమ్యూనిటీలను ప్రభావితం చేస్తుందని, ఆరు నెలల్లోగా తీర్పు ఇవ్వాలని జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ నేతృత్వంలోని ధర్మాసనం ట్రయల్ కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాన్ని పునరుద్ధరించాలని కోరుతూ వారణాసి కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్ వ్యాజ్యాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఐదు పిటిషన్లపై డిసెంబర్ 8న వాదనలు విన్న జస్టిస్ అగర్వాల్ తీర్పును రిజర్వ్ చేశారు. జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఏప్రిల్ 8 2021లో వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ అంజుమన్ ఇంతిజామియా మస్జిద్ కమిటీ (ఎఐఎంసి), ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డులు పిటిషన్‌లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయాన్ని ఆనుకుని ఉన్న జ్ఞానవాపి మసీదు నిర్వహణను ఎఐఎంసి చూస్తోంది. అయితే జ్ఞానవాపి మసీదు ఆలయంలో భాగమని, ఆ స్థలంలో ఆలయాన్ని పునరుద్ధరించాలని హిందూ పిటిషనర్లు ఆరోపిస్తున్నా రు. ప్రార్థనా స్థలాల చట్టం 1991 (ప్రత్యేక నిబంధనలు) ప్రకారం.. 1947 ఆగస్ట్ 15న ఉనికిలో ఉన్న మతపరమైన ప్రదేశాలను మార్చకూడదని ఎఐఎంసి, యుపి సున్ని సెంట్రల్ వక్ఫ్ బోర్డ్‌లు వాదిస్తున్నాయి.

# 'మాకు ఛాన్సలర్ కావాలి, సావర్కర్ కాదు' : క్యాంపస్‌లలో నిరసనల హోరు


గవర్నర్ తీరును నిరసిస్తూ విద్యార్థులు ఏర్పాటు చేసిన బ్యానర్లు

**తిరువనంతపురం :**

కేరళ, కొచ్చిన్ యూనివర్సిటీ సెనేట్లలో సంఘ్‌పరివార్‌కు చెందిన సభ్యులను నామినేట్ చేస్తూ చాన్సలర్ హోదాను దుర్వినియోగపరుస్తున్న గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ చర్యలను నిరసిస్తూ విద్యార్థులు ఎక్కడికక్కడ ఆందోళనకు దిగుతున్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలోను సోమవారం నిరసనలు హోరెత్తాయి. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు కాలేజీలు, యూనివర్సిటీల్లో గవర్నర్ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. 'సంఘీ ఛాన్సలర్ గోబ్యాక్', 'విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్లు కావాలి "సార్వర్కరేయులు కాదు", "మిస్టర్ ఛాన్సలర్ దిస్ ఈజ్ కేరళ" అంటూ వారు బిగ్గరగా నినదించారు. "మాకు ఛాన్సలర్ కావాలి, సావర్కర్ కాదు" అని రాసి ఉన్న బ్యానర్‌తో ఎర్నాకుళం మహారాజా కళాశాలలో విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. వ్యంగ్య చిత్రాలు గీసి గోడలపై అతికించారు. మలయాళం, హిందీ, అరబిక్ , ఆంగ్ల భాషల్లో నినాదాలు రాశారు. సాయంత్రం కళాశాల ఎదుట బ్యానర్లు, చిత్రపటాలతో తరలివచ్చి నిరసనకు సంఘీభావం తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువతీ యువకులు రాజ్‌భవన్ వరకు ప్రదర్శన నిర్వహించి ఛాన్సలర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. 'సంఘీచాన్సలర్ గోబ్యాక్' అనే హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పలువురు గవర్నరు చర్యను నిరసించారు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోనూ నిరసనలు జరిగాయి.

# రాబోయే ఎన్నికలలో తప్పకూండా పోటి చేస్తా : మంత్రి రోజా

**నగరి : తిరుపతి :**

తనకు ఈ సారి టికెట్ రాదని కొంతమంది ప్రచారం చేసి శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు ఎమ్మెల్యే రోజా. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మొదలు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ ముందు వరుసలో ఉన్నానని చెప్పుకొచ్చారు. తనకు టికెట్ రాదని కొంతమంది పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని విరుచుపడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కే సీట్లు లేకుండా రెండేసీ నియోజకవర్గాలలో సర్వే చెయ్యించుకుంటున్నారని తెలిపారు. నగరి నియోజకవర్గానికి చాలా చేసాను అని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. ఆ సీటు విషయంలో గ్యారంటీగా ఆ టికెట్ నాకే వస్తుంది అందులో సందేహం లేదన్నారు.



# అటు కరువు.. ఇటు సమృద్ధి

దేశంలోని అనేక ప్రాంతాలు దాహార్తితో అలమటిస్తున్నాయి. వట్టిపోయిన ప్రాజెక్టులతో, ఎండిన పంటలతో బిక్కుబిక్కుమంటున్నాయి. ఇందుకు భిన్నంగా తెలంగాణ అన్ని కాలాల్లో నిండైన జలాశయాలతో కళకళలాడుతున్నది. పంటలకు భరోసా ఏర్పడింది. నివాస గృహాలకూ నల్లాల ద్వారా పుష్కలంగా తాగునీరు అందుతున్నది. నీటిగోసకు శాశ్వతంగా తెరపడటం తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదిన్నరేండ్లలో సాధించిన నికర విజయంగా చెప్పుకోవచ్చు. ఒకప్పుడు ఇది ఊహకు కూడా అందని విషయం. ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజల, పంటల దూపను తీర్చిన ఘనకీర్తిని కేసీఆర్ ప్రభుత్వం దక్కించుకున్నది. ఆ కృషి ఫలితంగానే ఇప్పుడు దేశంలోని ఇతర ప్రాంతాలకూ, తెలంగాణకూ మధ్య తేడా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. దేశంలో 717 జిల్లాలుంటే అందులో 221 జిల్లాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కలు తెలియజేస్తున్నాయి. గత 15 ఏండ్లలో సుమారు 100 జిల్లాలు తొమ్మిదేండ్లు కరువును ఎదుర్కొన్నాయి. నీటి ఎద్దడి అనేది ఒక నిరంతర ప్రక్రియగా మారిపోయింది.



గత పాతికేండ్లుగా భారత్‌లో కరువు ప్రభావిత ప్రాంతం 57 శాతం పెరిగిందని కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్) నివేదిక వెల్లడించింది. మన పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీల్లోనూ పలు ప్రాంతాలు కరువుకు గురికావడం ఆందోళనకరం. ప్రస్తుతం దేశంలోని 80 శాతం రిజర్వాయర్లలో నీటినిల్వలు సాధారణ స్థాయి కంటే తక్కువగా ఉన్నాయని కేంద్ర జల సంఘం నివేదిక తెలియజేస్తున్నది. కేంద్రానికి కరువు నివేదికలు, కరువు సాయానికి అభ్యర్థనలు యథావిధిగా జరిగిపోతున్నాయి. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జల సంరక్షణకు 'జలదృశ్యం' పూర్తిగా మారిపోయింది. సమర్థమైన నీటి యాజమాన్యం వల్ల గత ఎనిమిదేండ్లలో జిల్లా కాదు కదా కనీసం ఒక మండలం కూడా కరువు బారిన పడలేదు. మిషన్ కాకతీయతో చెరువుల్లో పూడిక తీయడం, చిన్నాపెద్దా ప్రాజెక్టులు పూర్తిచేసి కాలువలతో అనుసంధానించడం, హరితహారం ద్వారా అడవులు పెంచడమనే బహుముఖ వ్యూహాన్ని పటిష్టంగా అమలు చేసిన ఫలితంగా ఎండాకాలంలోనూ మత్తళ్లు దుంకాయి మన రాష్ట్రంలో.తెలంగాణ అభివృద్ధికి నీటి వనరులను మళ్లించడంలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలపై ఇప్పటికీ శరపరంపరగా ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా దేశంలోని 'సాగునీటి ప్రాజెక్టుల సామర్థ్యం'పై కేంద్ర జల్‌శక్తి శాఖ పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో రాష్ట్రానికి చెందిన సాత్నాల, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు ప్రథమ స్థానం లో నిలవడమే ఇందుకు ఉదాహరణ. ప్రాజెక్టుల పరిపూర్తి మాత్రమే కాకుండా వాటిని సమర్థంగా నిర్వహించడంపై కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడమే ఈ గుర్తింపును తెచ్చిపెట్టింది. నదుల వెంబడి నాగరికత అభివృద్ధి చెందిందని చెప్పుకొంటారు. కానీ, ఇప్పటి కాలంలో నాగరికత ఎక్కడుంటే నదులు అక్కడికే పరుగులు తీయాల్సి ఉంటుంది. అలా మళ్లించగలిగినప్పుడే ప్రజలు సుభిక్షంగా ఉంటారు. కేసీఆర్ లాంటి దార్శనిక నేత మాత్రమే నీటి బిందువు కోసం మట్టి కన్న స్వప్నాన్ని సాకారం చేయగలరు. జల సమృద్ధిని సాధించిపెట్టి ప్రజలకు గట్టి భరోసా ఇవ్వగలరు.

# ఆరోగ్య సిరులు..చిరుధాన్యాలు

ఆరోగ్యసిరిని ఇచ్చేవి ఈ చిరుధాన్యాలు. కంటికి చిన్నగానే ఉంటాయి కానీ, పోషకాల ఖజానా అని చెప్పవచ్చు. వీటి ప్రాముఖ్యతను గుర్తించి.. ఈ సంవత్సరాన్ని 'చిరుధాన్యాల సంవత్సరం'గా ప్రకటించింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని కాదుగానీ ఒకింత వీటిపై శ్రద్ధ వహించి ఆరోగ్యంగా ఉందాం. మన పూర్వీకులు ఇవి తిని వందల ఏళ్లు జీవించారు. మనమూ జీవించినంత కాలము ఆరోగ్యంగా ఉందాం. వీటితో మామూలుగా చేసుకునే సంకటి, అన్నం, జావ లాంటివే కాకుండా మరికొన్ని రుచులు ఎలా చేయాలో తెలుసుకుందాం.ఈ పిండి వంటలు మిగిలిన చిరుధాన్యాలతోనూ (రాగులు, అండుకొర్రలు, సామలు, అరికెలు, ఊదలు, జొన్నలు, సజ్జలు) ఇలాగే తయారుచేసుకోవచ్చు.



## లడ్డు..



కావలసినవి : కొర్రలు -1/2 కప్పు, అరికెలు 1/2 కప్పు, ఊదల 1/2 కప్పు, అండు కొర్రలు 1/2 కప్పు, సామలు 1/2 కప్పు, బెల్లం 1/2 కేజీ, యాలకుల పొడ 1/2 స్పూను

తయారీ : చిరుధాన్యాలన్నింటినీ దోరగా విడివిడిగా వేయించి, మిక్సీ పట్టుకోవాలి. తురిమిన బెల్లం ఈ పిండితో కలిపి మళ్లీ మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమం ఉండ చేయడానికి వీలుగా వస్తుంది. ఈ పిండిలో డ్రైఫ్రూట్ పలుకులు, యాలకుల పొడి కలిపి ఉండలు చుట్టుకోవాలి. అంతే మల్టీ గ్రెయిన్ లడ్డు రెడీ అయినట్లే. ఉండ సరిగా రాకపోతే కాచిన నెయ్యి కాస్త కలిపి, ఉండలు చేసుకోవచ్చు. (బెల్లం స్థానంలో గింజలు తీసిన ఖర్జూరపండు తీసుకున్నా మంచిది)

## చెక్కలు..



కావలసినవి : జొన్నపిండి కప్పు, బియ్యప్పిండి 1/2 కప్పు, పచ్చిమిర్చి -5, అల్లం అంగుళం ముక్క, జీలకర్ర స్పూను, ఉప్పు తగినంత, పసుపు 1/4 స్పూను, నానబెట్టిన శనగపప్పు 2 స్పూన్లు, కరివేపాకు 2 రెబ్బలు

తయారీ : ముందుగా పచ్చిమిర్చి, అల్లం, జీలకర్ర, కరివేపాకు బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక బేసిన్‌లో జొన్న, బియ్యప్పిండి తీసుకోవాలి. దానిలో ఉప్పు, పసుపు, నానబెట్టిన శనగపప్పు, పచ్చిమిర్చి ముద్ద వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత చెక్కలు క్రిస్పీగా రావడానికి కాగిన నూనె రెండు స్పూన్లు వేసి, పిండిని కలపాలి. ఇప్పుడు తగినన్ని నీళ్ళు పోసుకుంటూ పిండి ముద్దగా కలిపి చెక్కలు చేసుకోవాలి. వీటిని బాండీలో బాగా కాగిన నూనెలో గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేంత వరకూ వేగనిచ్చి, తీసుకోవడమే. వేడి తగ్గిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో పెట్టుకోవాలి. ఇవి దాదాపు నెల రోజులు నిలవ ఉంటాయి.

## చక్రాలు..

కావలసినవి : కొర్రలు - కప్పు, ధనియాలు - స్పూను, మినప్పప్పు - స్పూను, పెసరపప్పు - 1/4 కప్పు, నెయ్యి - 1/2 స్పూను, ఉప్పు - తగినంత, మిరియాల పొడి - 1/4 స్పూను, వాము - 1/4 చెంచా,

తయారీ : ముందుగా కొర్రలు, ధనియాలు, మినప్పప్పు దోరగా వేయించి.. మెత్తగా పిండి పట్టించుకోవాలి. పెసరపప్పు మెత్తగా ఉడికించుకొని, చల్లారిన తర్వాత కొంచెం పుదీనా కలిపి రుబ్బుకోవాలి. కొర్రపిండిలో నెయ్యి, ఉప్పు, మిరియాల పొడి, వాము, పుదీనా, పెసరపిండి అన్నీ నీటితో చక్రాల పిండిలా కలుపుకోవాలి. బాండీలో నూనె బాగా కాగిన తర్వాత చక్రాల గిద్దెలో వేసి, చక్రాలు వత్తుకోవాలి. రెండు నిమిషాలు కదపకుండా అలానే ఉంచి మరొక వైపుకు తిప్పి, కాల్చుకోవాలి. నూనె చిటపటలు తగ్గి చక్రం గోల్డెన్ కలర్‌లోకి రాగానే తీసుకోవాలి. చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో పెట్టి, భద్రపరచుకుంటే ఇరవై రోజుల వరకూ బాగుంటాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## అదో ఓ బ్యాడ్ ఇన్వెస్ట్‌మెంట్.. అవసరమా చెప్పండి?: సమంతా

హీరోయిన్లందరూ సోషల్‌మీడియాలో యాక్టివే. కాకపోతే సమంత వారికంటే కాస్త ఎక్కువ యాక్టివ్. తనకు సంబంధించిన ప్రతి విషయాన్నీ అందరితో పంచుకుంటూ ఉంటుంది. ఏ విషయం లేకపోయినా కనీసం ఫొటోలయినా పోస్ట్ చేస్తుంది. రీసెంట్‌గా అభిమానులతో తన వ్యక్తిగత ఖాతా ద్వారా చిట్‌చాట్ నిర్వహించింది సామ్. అందులో నెటిజన్స్ అడిగిన పలు వింత ప్రశ్నలకు అంతే వింతగా సమాధానాలిచ్చేసింది.ఓ నెటిజన్ 'మళ్లీ పెళ్లి గురించి మీరెందుకు ఆలోచించరు?' అని అడిగిన ప్రశ్నకు సామ్ వెరైటీ ఆన్సర్ ఇచ్చారు. విడాకులకు సంబంధించిన లేటెస్ట్ గణాంకలను అతనికి చూపిస్తూ.. 'చూశారా.. పెళ్లి బ్యాడ్ ఇన్వెస్ట్‌మెంట్.. అవసరమా చెప్పండి? అని ఒక స్మైలీ ఎమోజీని కూడా ఆ కామెంట్‌తో షేర్ చేసింది సామ్. తను చూపించిన గణాంకాల్లో.. 2023లో విడిపోయినవాళ్లు 50శాతం ఉండగా, రెండోసారి పెళ్లిచేసుకుని విడిపోయినవాళ్లు 67శాతం, మూడోసారి పెళ్లాడి విడిపోయినవాళ్లు 73శాతం ఉన్నారు.

## తండి అందాలతో సెగలు పుట్టిస్తున్న మౌనీరాయ్..






## ఇద్దరు బాల్య స్నేహితులు.. పెద్దయిన తర్వాత బద్ధ శత్రువులైతే!

ప్రభాస్ తాజా చిత్రం 'సలార్' ఈ నెల 22న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో సోమవారం 'సలార్' రిలీజ్ డేట్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఫిక్షనల్ సిటీ ఖాన్సార్ ప్రాంత నేపథ్యంలో జరిగే ఈ కథలో ఇద్దరు బాల్య స్నేహితులు..పెరిగి పెద్దయిన తర్వాత బద్ధ శత్రువులుగా ఎలా మారారనే వైనాన్ని ఆవిష్కరించారు. అబ్బురపరిచే యాక్షన్ ఘట్టాలు, ఎమోషనల్ డైలాగ్స్, ఎక్స్‌ట్రార్డినరీ మేకింగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంది. రగ్గడ్ లుక్‌లో ప్రభాస్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, 'సలార్' ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతినందిస్తుందని నిర్మాత విజయ్ కిరంగదూర్ తెలిపారు. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, శృతిహాసన్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు.

## బతుకుపై అవగాహన పెంచే సినిమా

రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమాను విశేషాల సమాహారంగా చెప్పుకోవచ్చు. నేడు వస్తున్న సినిమాలకు ఇది పూర్తి భిన్నమైన సినిమా అని తెలుస్తున్నది. సమకాలీన రాజకీయ అంశాలను ప్రస్తావించడమే కాకుండా, వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతూ, సామాన్యుడికి బతుకుపై అవగాహన పెంచేలా ఈ సినిమా కథ, కథనం, సన్నివేశాలు ఉంటాయని సమాచారం. శంకర్ గత చిత్రాలైన జెంటిల్‌మేన్, భారతీయు, ఒకేఒక్కడు, అపరిచితుడు చిత్రాల కోవలో సందేశాత్మక కథాంశంతో ఈ సినిమా రానుంది.ఇక హీరోయిజం కూడా శంకర్ గత విజయాల మాదిరిగానే నెక్స్ట్ లెవల్లో ఉంటుందని టాక్. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా రెండు పాత్రల్లో నటించనున్న విషయం తెలిసిందే. అయితే రెండు పాత్రల్లోనూ ఆయన యంగ్‌గానే కనిపిస్తారట. ఈ రెండు పాత్రల్లో తండ్రి పాత్రే సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని విశ్వసనీయ సమాచారం.





## దూరమే తీరమై..

అంతుచిక్కని రహస్యాన్ని ఛేదించే ఆంగ్లేయుల గూఢచారిగా నందమూరి కల్యాణ్‌రామ్ నటించిన చిత్రం 'డెవిల్'. స్వతంత్ర్యానికి పూర్వం జరిగే కథాంశంతో అభిషేక్ నామా స్వీయదర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించారు. సంయుక్తా మీనన్ కథానాయిక.ఈ నెల 29న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులోని ఓ లిరికల్ సాంగ్‌ని చిత్రబృందం విడుదల చేసింది. 'దూరమే తీరమై..' అంటూ సాగే ఈ పాటకు హర్షవర్ధన్ రామేశ్వర్ స్వరపరచగా సమీర భరద్వాజ్ స్వయంగా రాసి ఆలపించారు. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా సినిమాకు రచన: శ్రీకాంత్ విస్సా, కెమెరా: సౌందర్ రాజన్.

# క్రిస్మస్ వేడుకలను పటిష్ట వంతంగా చేపట్టాలి.. ఎంఎల్ఏ బత్తుల



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎలాంటి లోటు లేకుండా సెమీ క్రిస్ మస్ వేడుకలునిర్వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న క్రైస్తవుల పండగ క్రిస్మస్ సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గం పాస్టర్స్, క్రైస్తవ ప్రతినిధులతో శాసనసభ్యులు బిఎల్ఆర్ స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ బి. చెన్నయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగా ఎలాంటి లోటు లేకుండా ఈ ఏడాది కూడా నిర్వహించాలని కోరారు. ఈ నెల 22న సెమి క్రిస్మస్ నిర్వహించి, క్రైస్తవ సోదరులకు విందు ఏర్పాటు చేయాలని? ప్రభుత్వ క్రిస్టమస్ కానుకలు అందజేయాలని, విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, డిఎఓ రాధా, తహశీల్దార్లు హరిబాబు, ఎండి.జమీరుద్దీన్, సురేష్, శ్రీనివాస్, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మునిసిపల్ ఇంజనీర్ సాయిలక్ష్మి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, అధికారులు పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, పాస్టర్స్, చర్చి కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్లో పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి అని కొనియాడారు. అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్ఛన్నలు ,హెూమాలు,డప్పు వాయిద్యాల మధ్య బోనాలు సమర్పించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన పెద్దలు, కే రాజు ముదిరాజ్,కంచి మహేందర్,రమేష్ బాబు,కే చిట్టి బాబు,కే రాజు పటేల్,కే అనిల్,వి నర్సింగ్ తదతరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగించిన మట్వాడా పోలీసులు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మట్వాడా పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల మొబైల్ పోగొట్టుకున్న వారికి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ భారి వారికి అందించారు. గతంలో కూడా 52 మొబైల్స్ ని ట్రేస్ అవుట్ చేసి బాధితులకు అందించారు. కావున ప్రజలందరు ఇలాంటి మొబైల్ మిస్సింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఏమైనా సందర్భాలలో మొబైల్ ఫోన్స్ పోయినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ వచ్చి సంప్రదించాలని అని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఐ ఎన్ టి యు సి ఆర్టీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా యం వి చారి నియామకం

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్టీసీ విభాగం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎం.వి చారిని నియామకస్తూ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కె.వి రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ ఐఎన్టీయూసీ అధ్యక్షులు సంజీవరెడ్డి ఏకగ్రీవంగా నియమించారు ఈ సందర్భంగా ఎం వి చారి నియమించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పైన ప్రతి విషయాన్ని స్పందించి తెలంగాణ ప్రజలకు ప్రచారం చేసే విధంగా తాను రాజులేని పోరాటం చేస్తానని తన వంతు అంకితభావంతో ఐఎన్టీయూసీకి అదే విధంగా కార్మిక విభాగానికి కార్మిక పక్షపాతిగా పని చేస్తారని ఎం వి చారి ఈ సందర్భంగా తెలియజేశారు. ఎం వి చారి మునుగోడు నియోజకవర్గానికి చెందిన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడిపల్లి గ్రామానికి చెందిన వారు కావడంతో చౌటుప్పల్ పట్టణంతో పాటు పలు ప్రాంత ప్రజలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐక్యంగా పని చేశాం.. అద్భుత విజయం సాధించాం..





**-కార్యకర్తలంతా కేసీఆర్ వెంటే ఉన్నరు..**

**-ప్రజల కోసం నికరంగా ఐదేళ్లు కొట్లాడెటోల్లు కావాలె**

**-ప్రగతి భవన్ ముందు కంచె వేసింది, తీసింది కాంగ్రెస్సే..**

**-నర్మెటలో వినాయక గార్డెన్ లో కృతజ్ఞత సమావేశం**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ, అక్షిత ప్రతినిధి :**

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉందని, బీఆర్ఎస్ గెలవాలి..కేసీఆర్ మళ్లీ సీఎం కావాలనే దృఢ సంకల్పంతో కార్యకర్తలంతా ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా ఐక్యంగా పనిచేశారు కాబట్టే మనం అద్భుతమైన విజయం సాధించామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట మండల కేంద్రంలోని వినాయక గార్డెన్ లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశానికి పార్టీ మండలా ధ్యక్షుడు చింతకింది సురేష్ అధ్యక్షత వహించగా, పల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని మొదటిసారి మండలానికి విచ్చేయగా, ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి 17 గ్రామాల్లో 14 గ్రామాల్లో సంపూర్ణ మెజారిటీ ఇచ్చా రన్నారు. నర్మెట మండల ప్రజలంతా బీఆర్ఎస్ వెంట, కేసీఆర్ తోనే ఉండాలనుకుని చాలా కృషి చేశారని, అందుకే మంచి మెజారిటీ వచ్చిందని, అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ నెల 9న ప్రమాణ స్వీకారం రోజునే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రమాణం చేశారని, కానీ, నేటికీ ఇవ్వలేదని ఆరోపించారు. రైతులంతా ధాన్యం అమ్ముద్దని, రూ.500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని మర్చా రన్నారు. అలాగే మహాలక్ష్మి పథకంలో ఒక్క బస్ పథకం ఇచ్చి మిగితావి ఇవ్వకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇక సీఎం ఆఫీస్ ముందు ముళ్ల కంచె వేసింది కేసీఆర్ కాదని, ఆ రోజు వేసింది వాళ్ల ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి..ఈరోజు తీసింది వారేనని గుర్తు చేశారు. పదేళ్ల కాలంలో విద్యుత్ విషయంతో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తెచ్చిన అప్పుల గురించి చెబుతున్న సీఎం ఇచ్చిన ఆస్తుల గురించి మాత్రం చెప్పకపోవడం సరి కాదన్నారు. గతంలో19 లక్షల బోర్ల ఉంటే ఇప్పుడు 23 లక్షల బోర్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. సివిల్ కార్పొరేషన్ కు సంబంధించి రూ.56 వేల కోట్లు అప్పులు చేసామని చెబుతున్నారే తప్ప, రూ.45 వేల కోట్లు రావాలని చెప్పకుండా అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు..ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వొద్దంటున్నారని, అయితే గతంలో సీతక్క, శ్రీధర్ బాబు ద్వారా ఇప్పించా ము కదా అని గుర్తు చేశారు. ఐదేళ్లు నేను జీతం నేను తీసుకోనని, కార్యకర్తకు ఇస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రుల దగ్గరికి వెళ్లి మాట్లాడే శక్తి నాకు ఉందని, చట్టపరంగా ఎలా నిధులు తీసుకోవాలో అలానే తీసుకొస్తానన్నారు. ఇక కేసీఆర్ పేరుతో ఉన్న శిలా ఫలకాలను మట్టితో చేర్పుతున్నారని, బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులు చెప్పకుండా కేసీఆర్ పై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని వాపోయారు. అద్భుతమైన అమరువీరుల స్తూపం, ప్రగతి భవన్ మేమే కట్టించామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ లో ఇటీవల ఢిల్లీ గులాంలకు విందు ఏర్పాటు చేశారని, అమరవీరుల కుటుంబాలకు విందు పెట్టారా అని ప్రశ్నించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నా దగ్గరికి రావొచ్చు..డైరెక్ట్ గా వచ్చిన సమస్య చెప్పుకోవచ్చున్నారు. వచ్చే ఆరు నెలల్లో ఎంపీ, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వస్తున్నాయని, మెజారిటీ సీట్లు మనం గెలిచే అవకాశం ఉందన్నారు. అయితే ఐదేళ్లు నికరంగా కొట్లాడే వాళ్లు మనకు కావాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు గొడవలు చేసే ప్రయత్నం చేస్తారని, వారి దాడులను ఎదుర్కొనే నాయకులు, కార్యకర్తలు కావాలన్నారు.

# నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కరించండి





**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**వరంగల్,అక్షిత బ్యూరో :**

నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) లోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో నీటి సరఫరా లో.ఎదురవుతున్న సమస్యలు, సమర్థవంతంగా చేపట్టుటకు తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా ఇంజనీరింగ్ విభాగం పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనిచేసి నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలను అరికట్టాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న డబుల్ నల్లా కనెక్షన్లను, ఏ ఈ లు డివిజన్ ల వారిగా గుర్తించాలని,ఇదే క్రమం లో రెవిన్యూ పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని నివారించడానికి ఇప్పటినుండే ప్రణాళిక బద్దంగా సమాయత్తం కావాలని,నీటి వృధాను అరికట్టడానికి ప్రస్తుతం చేపడుతున్న చర్యలకు తోడు అదనం గా చేపట్టి సమర్థవంతంగా నిర్వహించడానికి సలహాలు అందించాలని, త్వరలో మరో మారు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, నీటి సరఫరా తీరుకు సంబందించిన సమగ్ర సమాచారం తో హాజరు కావాలని ఈ సందర్భం గా కమీషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో స్పెషల్ కన్సల్టెంట్ రవి,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు శ్రీనివాస్,రాజయ్య,శ్రీనివాస రావు,పబ్లిక్ హెల్త్ ఈ ఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టండి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి మున్సిపల్, కుడా, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనవరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కుడా జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, జనరల్ ఫండ్ తదితర పథకాల కింద కొనసాగుతున్న చేపట్టబోయే అభివృద్ధి పనుల పై సమీక్షించి ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, భీమ్రావు సెక్రటరీ మురళి, జిడబ్ల్యూఎంసీ ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్డీవో రమేష్, స్మార్ట్ సిటీ పీఎంఈ ఆనంద్ వోలెటి, రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శ..



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా జనగామ నియోజకవర్గం బచ్చన్న పేట మండలం బండనాగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి కొప్పురపు కిష్టారెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం మృతుడి కిష్టారెడ్డి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు..అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శిం చారు..ఆయన వెంటా నాయకులు ఇర్రి రమణ రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు..

# వేముల వీరేశమును శాలువాతో సన్మానం చేసిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన వేముల వీరేశం ని ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు తాటిపాముల లింగం గౌడ్ సన్మానించడం జరిగింది రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకత్వం తదితరులు పాల్గొనడం జరిగింది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 20 డిసెంబర్ 2023 పేజీలు : 8

## క్రీడలతో స్నేహభావం



వార్త 2లో

## సమ్మక్క సారలమ్మ కేంద్ర
# విశ్వవిద్యాలయానికి చట్టబద్ధత



బిల్లును ఆమోదించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపిన పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

2లో



## వైభవంగా మహా పడిపూజ

వార్త 8లో



## మౌళిక సదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం..

వార్త 8లో

## భూసేకరణ పెండింగ్ పనులను పూర్తి చేయాలి



### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలోని భూసేకరణ, పునరావస కేంద్రాల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, భూసేకరణ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిష్టరాయపల్లి, శివన్న గూడెం, గొట్టిముక్కల, పెండ్లిపాకల, ఉదయ సముద్రము, మొదలగు ప్రాజెక్టులలో జరుగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి పునరావాసం, రీ సెటిల్మెంట్ వెంటనే చేయాలని ఆయన అధికారులకు సూచించారు.



వార్త 2లో

జిల్లా సర్వ సభ్య సమావేశానికి హాజరైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



## ఉత్తమ డ్రైవర్‌కు సత్కారం

వార్త 8లో



వార్త 8లో

## ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలి



## ఆర్థిక సహాయం అందజేసిన ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు

వార్త 8లో

# సమ్మక్క సారలమ్మ కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధత

## బిల్లును ఆమోదించిన రాష్ట్రపతి కి ధన్యవాదాలు తెలిపినపంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**వరంగల్ ,అక్షిత బ్యూరో**



హైదరాబాద్ లో శీతాకాల విడిదికి వచ్చిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ ని మర్యాద పూర్వకంగా కలిసి సమ్మక్క సారలమ్మ కేంద్ర విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధత కల్పిస్తూ బిల్లును ఆమోదించిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది మూర్మ్ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూగత సంవత్సరం డిసెంబర్ నెలలో రామప్ప కు రాష్ట్రపతి వచ్చిన సందర్భంగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని తాను కోరడం జరిగిందని ఇప్పుడు రాష్ట్రపతి శీతాకాల విడిదికి వచ్చిన సందర్భంగా చట్ట బద్ధత కల్పించిన రాష్ట్రపతి కి కృతజ్ఞతలు తెలిపారు. 2014 లో రాష్ట్ర విభజన హామీ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు ఆనాటి కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడం జరిగిందని గిరిజన యూనివర్సిటీ వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడుతుంది అని వెనుకబడిన ములుగు జిల్లా అభివృద్ధి చెందుతుంది గిరిజన యూనివర్సిటీ కి 889 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని పనులు ప్రారంభించి త్వరగా తరగతులు ప్రారంభం అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని సీతక్క అన్నారు.

# క్రీడలతో స్నేహభావం

## ప్రతిభతో జాతీయ జట్టుకు ఎంపికవ్వాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం లోని ఎన్ఎస్పి క్యాంప్ ఇండోర్ స్టేడియంలో డిఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 67వ ఎస్జిఎఫ్. రాష్ట్ర స్థాయి అండర్-14 బాల బాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్, సెలక్షన్ లను జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ క్రీడాకారులు వ్యక్తిగత ప్రదర్శన చూపాలన్నారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షులు వాసుదేవ్ , డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అంజయ్య, కౌన్సిలర్స్ గంధం రామకృష్ణ, జాని పాష, ఉదయ్ భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్యాట్మెంటన్ జిల్లా కోచ్ రామకృష్ణ, బీడీలు వెంకటేశ్వర్లు యాదవ్, సైదులు, వెంకటరత్నం పాల్గొన్నారు.

# నేమానికి నిమ్మరాజు శుభాభినందనలు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వ 'పబ్లిక్ పాలసీ' సలహాదారుగా సీనియర్ జర్నలిస్టు నేమాని భాస్కరరావు నియమితులయ్యారు. ఈ నెలాఖరులో పదవీ బాధ్యతలు చేపట్టనున్నారని ఆంధ్రభూమి దినపత్రికలో నేమానితో కలిసి పనిచేసిన సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. గతంలో ఇదే పదవిని ప్రముఖ సంపాదకులు కే రామచంద్ర మూర్తి నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజంలో... వివిధ మీడియాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన నేమాని రాకతో రాష్ట్రంలోని జర్నలిస్టులకు తగు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు నిమ్మరాజు తెలిపారు. ఈ సందర్భంగా నేమానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# జిల్లా సర్వ సభ్య సమావేశానికి హాజరైన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**



జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు...ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జడ్పీ సిఈవో క్రిష్ణారెడ్డిలతో పాటుగా వివిధ మండలాల జడ్పిటీసీ లు,ఎంపీపిలు,పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు ..

# గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**అక్షిత న్యూస్ రాయపర్తి :**

2024-25 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాన్ని పొందడానికి 2024 ఫిబ్రవరి 11 ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు పరీక్షలను నిర్వహించినట్లు రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో 2024-25 విద్యా సంవత్సరం చేరడానికి ఆసక్తి ఉన్నవారు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని ఈనెల 18 నుండి జనవరి ఆరో తారీకు వరకు ఆన్లైన్లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు.. ఈ రూల్స్ తప్పక పాటించాల్సిందే: హైదరాబాద్ సీపీ

**హైదరాబాద్ :**



న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరం వేడుకలను డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట లోపు ముగించాలి. పబ్‌లు, రెస్టారెంట్లతో పాటు ఈవెంట్ నిర్వాహకులు 10 రోజుల ముందే అనుమతి తీసుకోవాలి. ప్రతీ ఈవెంట్‌లో సీసీ కెమెరాలు, సెక్యూరిటీని తప్పక ఏర్పాటు చేయాలి. 45 డెసిబెల్స్‌కు మించి ఎక్కువ శబ్దం ఉండొద్దని పోలీసులు ఆంక్షలు విధించారు. ఈవెంట్ సామర్థ్యానికి మించి పాసులు ఇవ్వొద్దని ఆదేశించారు.

# కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్ నమోదు చేసుకొనుటకు అర్హులని మిర్యాలగూడ ఆర్డిఓ, రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య అన్నారు. భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక ముసాయిదా ఓటర్ జాబితా సవరణపై మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన నియోకవర్గ పరిధిలోని అన్ని రాజకీయపార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 జనవరి 2024న సమీకృత ఎన్నికల ముసాయిదా జాబితా విడుదల చేసిన అనంతరం 6 జనవరి 2024 నుండి 22 వరకు ఓటర్ నమోదు చేసుకొనుటకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమావేశంలో డిఎఓ రాధా, 88-మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని తహసీల్దార్లు హరిబాబు, ఎండి.జమేరుద్దిన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సురేష్, ఎన్నికల విభాగడిప్యూటీ తహసీల్దార్ కల్పన, సీనియర్ సహాయకులు జానిషరీఫ్ పాల్గొన్నారు.

# జనరి క్ ఔషధాలు పేదవాడికి తక్కువ ఖర్చుతో మందులు అందించే ఔషధాలు జనరిక్ మెడికల్స్..!!

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**



అదిలాబాద్ జిల్లా స్థానిక ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రస్తుతం ఆస్పత్రికి వెళితే మెడిసిన్ బిల్లు తడిసి మోపెడవుతుంటుంది. చిన్నపాటి అనారోగ్య సమస్య ఉన్నా.. మందుల కోసం వందల్లో ఖర్చు అవుతుంటుంది. బ్రాండెడ్ మందుల ధరలు విపరీతంగా ఉండటంతో సామాన్యులకు సైతం ఇబ్బందిగా మారిన పరిస్థితి ఉంటుంది. ఈ..ప్రస్తుతం ఆస్పత్రికి వెళితే మెడిసిన్ బిల్లు తడిసి మోపెడవుతుంటుంది. చిన్నపాటి అనారోగ్య సమస్య ఉన్నా.. మందుల కోసం వందల్లో ఖర్చు అవుతుంటుంది. బ్రాండెడ్ మందుల ధరలు విపరీతంగా ఉండటంతో సామాన్యులకు సైతం ఇబ్బందిగా మారిన పరిస్థితి ఉంటుంది. ఈ నేపథ్యంలో తక్కువ ధరల్లో మందులు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందులను అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే వైద్యులు జనరిక్ మందులను రాయకుండా బ్రాండెడ్ మందులను రాస్తున్నారు. దీంతో రోగులకు ఖర్చులు మరింతగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆస్పత్రులు, సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ కేంద్రాల్లోని వైద్యులు తమ వద్దకు వచ్చే పేషెంట్లకు చౌకగా లభించే జనరిక్ మందులనే రాయాలని కేంద్రం సూచించింది. ఇలా జనరిక్ మందులను రాయకుండా బయట బ్రాండెడ్ మందులను రాసినట్లయితే చర్యలు కఠినంగా ఉంటాయని కేంద్రం హెచ్చరించింది. అంతేకాకుండా ఆస్పత్రులకు మెడికల్ రిప్రజెంటేటివ్‌ల రాకపోకలను తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు హెల్త్ సర్వీస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ ఈ నెల 12న అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.

## బ్రాండెడ్ మందులపై పెద్ద ఎత్తున కమీషన్లు:

కాగా, బ్రాండెడ్ మందులు రోగులకు రాస్తే ఆయా ఫార్మా కంపెనీలు వైద్యులకు పెద్ద ఎత్తున కమీషన్లు ముట్టజెబుతున్నాయని ఆరోపణలున్నాయి. ఈ కారణంగా వారు తక్కువ ధరకు లభించే మందులను ప్రోత్సహించడం లేదని కూడా ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. భారతీ వైద్య విధాన మండలి సైతం జనరిక్ మందులను మాత్రమే రాయాలని పదేపదే హెచ్చరిస్తున్నా.. రాయడం లేదు. అయితే ఈ జనరిక్ మందులను రాస్తే రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. బ్రాండెడ్ మందులతో పోలిస్తే ఈ జనరిక్ మందులు దాదాపు 70 నుంచి 80 శాతం వరకు ఖర్చు తగ్గుతుంది.

## బ్రాండెడ్-జనరిక్‌ల మధ్య తేడా ఏమిటి?

అయితే బ్రాండెడ్, జనరిక్ మందుల్లో ఉండేది ఒకే రకరమైన ఔషధమే. ఈ రెండింటి మెడిసిన్‌లో ఎలాంటి తేడా ఉండదు. బ్రాండెడ్ మందులకు ఉత్పత్తి ఖర్చుతో పాటు డీలర్, హోల్‌సేల్, రిటైల్‌ల లాభాలు, వైద్యుల కమీషన్లు అందులోనే ఉంటాయి. అందుకే వీటి ధర అధికంగా ఉంటుంది. అదే జనరిక్‌లో అలాంటివేమి ఉండవు. అందుకే తక్కువ ధరల్లో లభిస్తాయి.

## జనరిక్ మందులు నాణ్యమైనవేనా?

జనరిక్ అయినా బ్రాండెడ్ అయినా తయారీ నాణ్యత, పనితీరు ఒకే విధంగా ఉంటాయి. తయారీలోనూ, మార్కెటింగ్‌లోనూ అదనపు ఖర్చు ఉండదు కాబట్టే తక్కువ ధరల్లో లభించేందుకు సాధ్యపడుతుంది. కాలపరిమితి ముగియటంతో మొదటి ఉత్పత్తిదారుడు పేటంట్ రైట్ కోల్పోవటంతో ఇతరులు వీటిని తయారుచేస్తారు. దీర్ఘకాలిక రోగాలకు 'జనరిక్' ఔషధాలు చాలా బాగా ఉపయోగపడతాయి. కానీ ఖరీదైన మందులకే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. తక్కువ ధరే అయినా, ప్రజలు జనరిక్ మందుల వైపు వెళ్లడం లేదు. అందుకే వీటి వాడకాన్ని పెంచేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. బయట మార్కెట్ రూ. 20కు దొరికే టాబ్లెట్ జనరిక్ మెడిసిన్ కేవలం రూ.8 లభిస్తుంది.



# బోథ్ నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా కల్తీ కల్లు వ్యాపారం...!

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు కళ్ళు వ్యాపారులు ధనార్జాని ధ్యేయంగా స్వచ్ఛమైన కళ్ళుకు బదులు వివిధ రకాల ప్రాణాంతక మత్తుపదార్థాలను కలుపుతూ. కృత్రిమ కల్లులు తయారు చేస్తూ గ్రామీణ పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్. నేరడిగొండ.గుడిహత్నూర్.సిరికొండ మండలాలలోని దేగామ.తేజపూర్. కుమరి.బోథ్ .కల్తీకల్లు వ్యాపారం జోరుగా కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు మంత్రంగా దాడులు చేస్తున్నారని తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### పలు రకాల మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ..

జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లు లో అల్ఫాజాలం డైజో ఫాం క్లోరైడ్ హైడ్రేట్ లాంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ వ్యాపారులు కల్తీ కళ్ళును తయారు చేస్తున్నారు. గతంలో కల్తీ కళ్ళు తయారీలో వ్యాపారులు డైజో ఫామ్ క్లోరో హైడ్రేట్ లాంటి మత్తు పదార్థాలను ఉపయోగించేవారు వీటి లభ్యత తగ్గడం ధర ఎక్కువగా ఉండడంతో ఇటీవల కాలంలో అల్ఫాజూలం అనే మత్తుమందును ఎక్కువ ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు. కల్లులో నీళ్ల పోసి మత్తుమందు కలిపిన అనంతరం తీయగా ఉండేందుకు చక్రిన్ పౌడర్ పులుపు కోసం ఈస్ట్ పౌడర్ ను కోసం పోస్తున్నారు మరిన్ని హానికరమైన పదార్థాలను కూడా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది ఇక ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గం వ్యాప్తంగా పల్లెల్లో గ్రామాల్లో కళ్ళు దుకాణాలను కల్తే కళ్ళే విక్రయిస్తున్నారు. గతంలో పలు కల్లు దుకాణాలలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేసి టెస్టింగ్ ద్వారా పరీక్షించగా క్లోరోహైడ్రేట్ ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా గతంలో బోథ్ పలు మండలాలలో పలు కల్లు దుకాణాలల్లో కల్తీ కళ్ళు తయారీకి ఉపయోగించి అల్ఫాజూలం దైవఫాం లాంటి మత్తు పదార్థాలు వాడుతున్నారు.

### బోథ్ నియోజకవర్గం పరిస్థితి ఇంతే..!

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో పలు మండలాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పొద్దంతా పనిచేసే అలిసిన కష్టజీవులు తమ అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు దీనిని అదునంగా భావిస్తున్నారు పలువురు కల్లు వ్యాపారులు మత్తు పదార్థాలతో కృత్రిమ కలుగును తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పల్లెల్లో కల్తీ కల్లుకు యువకులు కూలీలు బానిసలవుతున్నారు. తెలిసి తెలియని వయసులో కళ్ళు తాగడం అలవాటుకు చేసుకొని మత్తుకు బానిసలు అవుతున్నారు గతంలో గ్రామాలలో స్వచ్ఛమైన కల్లు లభించేది ఇప్పుడు అంతటా కల్తీకల్లే రాజ్యమేలుతుంది. దీనికి అలవాటు పడినవారు మానసికంగా శారీరకంగా కృంగిపోతున్నారు దీంతో చిన్న వయసులోని మోకాలు కీళ్ల నొప్పులు బుద్ధి మందగించడం బిపి షుగర్ లాంటి వ్యాధులు బారిన పడుతున్నారు. కొన్ని సంతరభాలలో మత్తులో ఏం చేస్తున్నారో తెలియక పిచ్చిగా ప్రవర్తిస్తున్నారు ఈ కల్తీ కళ్ళు దొరకని సమయంలో మానసికంగా కృంగిపోతున్నారు ఎందరో ఆసుపత్రులు పాలైన ఘటనలు అనేకం ఉన్నాయి.

### కళ్ళు దుకాణాలపై నిఘా కరువు

బోథ్ నియోజకవర్గంలో పలు మండలాలలో కళ్ళు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘ కరువు అవుతుంది. ఆయా ప్రాంతాలలో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారుల కళ్ళు దుకాణాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్న మామూలుగానే తీసుకుంటూన్నారు. ఎక్సైజ్ ఎన్నిక విభాగం అధికారుల దాడులు చేస్తున్న సమయంలో కళ్ళు దుకాణాలలో క్లోరో హైడ్రేట్. ఆల్ఫా జోలం వంటి మత్తు పదార్థాలు లభ్యమవుతుండటం. స్థానిక సర్కిల్ ఎక్సైజ్ పోలీసులు పనితీరులకు నిదర్శంగా నిలుస్తుంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నత అధికారులు సర్కిల్ కార్యాలయ అధికారులు సిబ్బందిని అల్లటి చేసి కళ్ళు దుకాణాలపై ఎప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ఆదిలాబాద్ మున్సిపాలిటీ పనితీరుపై సమీక్ష సమావేశం

## ఎమ్మెల్యే పాయల్ శంకర్





అదిలాబాద్/అక్షిత బ్యూరో

ఆదిలాబాద్ మున్సిపాలిటీ అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పాయల్ శంకర్ పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు కె ఆర్ కె కాలనిలో పనులు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయి?ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని కె ఆర్ కె కాలనీలో మంజూరైన రోడ్లు మరియు మురికి కాలువల పనులు ఇంతవరకు ఎందుకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నల్లాలు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉందిఆదిలాబాద్ లోని ప్రధాన వీధుల్లో రోడ్లను ఆక్రమించుకొని వందల సంఖ్యలో తోపుడు బల్లు ఉన్నాయి కేవలం 300 మీటర్ల మార్గం దాటలంటే 20 నిమిషాల సమయం పడుతుంది, ఆ మార్గం గుండా నడవడానికి మహిళలు భయపడే పరిస్థితి ఉంది, రోడ్లపై ఆక్రమణలు ఉండకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు కోట్ల రూపాయలతో పరిష్కారాలు చేయబడ్డాయి మరి ఆ షెడ్లలోకి ఈ ఫోట్పాత్ వ్యాపారులను ఎందుకు షిఫ్ట్ చేయలేదని అధికారులను ప్రశ్నించారు పాయల్ శంకర్ గారు. అనధికారికంగా ఉన్న హోర్డింగులను తొలగించండిఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హోర్డింగ్ లు అనుమతి లేకుండా ఎలా ఉన్నాయి, అధికారు ఏంచేస్తున్నారని ప్రశ్నిచారు. అనుమతి లేని హోర్డింగ్ల విషయాలో వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ గోవధ స్థావరాలను తొలగించండిఏరోడ్రమ్ ప్రక్కన ఉన్న అక్రమ గోవధ శాలను ఎందుకు ఉపేక్షిస్తున్నారు, పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ వాసులు ఇబ్బందులు మీకు కనిపించలేదా అని అధికారులను ప్రశ్నించారు.

### మున్సిపల్ సఫాయి కార్మికులకు వేతనాలు ఇవ్వండి

నగర పౌరులు ఆరోగ్యాంగా ఉండేందుకు తోడ్పడుతున్న సఫాయి కార్మికుల వేతనాలు సకాలంలో ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కార్మికులకు ప్రతినెలా వేతనాలు చెల్లించాలని సూచించారు.

### ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కృషి చేస్తా

మున్సిపాలిటీలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసేలా కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్ అడిగిన ప్రశ్నలకు అధికారు వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. పరిపాలన వ్యవహారాల్లో తనకు సహకరించాలని కోరారు.

# "రాయల్ ఇచ్చోడ " పేజికు అవార్డు..



అదిలాబాద్/అక్షిత బ్యూరో

ఇన్నా వేదికగా ఇచ్చోడ వాసులను ఆకట్టుకుంటున్నా రాయల్ ఇచ్చోడ పేజికు సోషల్ మీడియా వారియర్స్ అవార్డు దక్కింది..హైదరాబాద్ లోని టీ హబ్ లో ఎండ్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవంలో పేజి అడ్మిన్ శశి ఈ అవార్డును అందుకున్నారు..

# పశువుల పాకకి నిప్పటించిన దుండగులు

## - లక్ష్మాపురంలో మరో ఘటన



నకిరేకల్ అక్షిత ప్రతినిధి



గుర్తు తెలియని దుండగులు పశువుల పాక కి నిప్పంటించిన సంఘటన మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన నీల మునగయ్య అనే వ్యక్తి కి సంబంధించిన పశువులు (గొర్రెల) పాక ను మంగళవారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తి లేదా వ్యక్తులు నిప్పంటించారు. దగ్ధం అవుతున్న పాకను చూసిన స్థానికులు యజమానికి సమాచారం ఇచ్చి, చలార్చే ప్రయత్నం చేసిన కూడా పూర్తిగా దగ్ధమై పోయింది. మధ్యాహ్నం సమయం కాబట్టి అందులో పశువులు లేకపోవడం వల్ల ఎటువంటి ప్రాణహానీ జరగలేదు. ఈ ఘటనలో పాల్పడిన వ్యక్తి లేదా వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలు

## ఎంపీటీసీ సోంటకే గజానంద్



అదిలాబాద్/అక్షిత బ్యూరో

బజార్ హత్నూర్ మండలంలో భోస్ర గ్రామం లో అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఎంపీటీసీ సోంటకే గజానంద్ మరియు సర్పంచ్ నందీశ్వర ప్రారంభించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని ఎంపీటీసీ సోంటకే గజానంద్ అన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ వాహనాన్ని పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. ఎంపీటీసీ సోంటకే గజానంద్ మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ, ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వెళుతోందన్నారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని ప్రజలు తిలకించారు.



# ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్య తీసుకోవాలి

**వేములపల్లి,అక్షిత ప్రతినిధి:**

మండలంలోని శెట్టిపాలెం గ్రామ పంచాయితీ, ముండ్లపహడ్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని అక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని వేములపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ శర్మకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య పిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శెట్టిపాలెం గ్రామపంచాయితీ ముండ్లపహడ్ రెవెన్యూ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 103/20 లో 11 గుంటలు,సర్వే నెంబర్ 103/31లో 4 గుంటలు ప్రభుత్వభూమిని కొందరు అక్రమించి అక్రమంగాకట్టడం చేసి గెస్ట్ హౌస్ గా మార్చి రహదారిని మూసి వేశారని ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత పుల్లయ్య, బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రామచందర్ ఎంపిక పట్ల లక్ష్మణ్ హర్షం

**మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా కేశపాగ రామచందర్ ఎంపిక పట్ల మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ కోఆర్డినేటర్ తిప్పారపు లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. 2005 నుంచి మహాజన నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఆర్ పిఎస్ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు.ఎంఆర్ పిఎస్ మండల స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి జిల్లా స్థాయి పదవిని చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు.రామచందర్ నాయకత్వంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ మరింత పటిష్ట వంతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోచన్నపేట పంచాయితీ కార్యదర్శి పై కలెక్టర్కు ఫిర్యాదు

## తీర్మానాలు లేకుండా నిధులు స్వాహా చేశాడని...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట మేజర్ గ్రామపంచాయతీ లో కార్యదర్శి, తీర్మానాలు లేకుండా నిధులు కాజేస్తున్నాడని, ,వార్డు సభ్యులు మంగళవారం రోజున పోచన్నపేట కార్యదర్శి పై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు మంగళవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాదిన్నర పాటుగా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండానే ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతూ పంచాయితీ నిధులు స్వాహా చేస్తున్నారని, వార్డు సభ్యులు తెలిపారు.జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల ఉపేందర్ రెడ్డి , జూల చిన్నకృష్ణ , నర్మెట బాలమణి , దత్రపు సంధ్య , గద్ద కరుణ , తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడిగా కేశపాగ రామచందర్

**మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా కేశపాగ రామచందర్ ఎన్నికయ్యారు. 2005 సంవత్సరం నుంచి మహా జననేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ లో క్రియాశీలకంగా మల్కాజిగిరి మండల అధ్యక్షుడిగా పనిచేసుకుంటూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జిగా పని చేశానని ఎంఎస్ పి మల్కాజిగిరి జిల్లా సమావేశంలో నూతన అధ్యక్షునిగా నియమించారని రామచందర్ తెలిపారు. మహాజన నాయకుడు ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు వారి ఉద్యమస్ఫూరితో మరింత ఉత్సాహంతో సంఘ,పార్టీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ప్రజా ఉద్యమాల పరిష్కారంలో కృష్ణన్న దారిని మరువనని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు మందకృష్ణ మాదిగ,రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, సంఘ,పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# పోలీసు సిబ్బందికి నిరంతరం వ్యాయామం తప్పనిసరి - జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

**-పోలీసు సిబ్బంది శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికే క్రీడల ఏర్పాటు.**

**-పోలీసు వార్షిక క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ.**

**-బహుమతులు అందజేసి సిబ్బందికి ప్రోత్సహించి, అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.**

**-సహకరించిన వైద్య బృందానికి, పీఈటీలకు ప్రత్యేక ధన్యవాదాలు.**

**ఆదిలాబాద్, అక్షిత బ్యూరో :**

రెండు రోజులపాటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన వార్షిక పోలీస్ క్రీడల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సిబ్బందికి బహుమతి ప్రధానం చేశారు. మొదటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడాకారుల పరేడ్ జిల్లా ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించి కార్యక్రమం మొదలైంది, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధులతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ వ్యాయామం, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు అదేవిధంగా ప్రతి సంవత్సరం ఈ వార్షిక క్రీడలను నిర్వహించే విధంగా సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిగా తీసుకొని పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రెండు రోజులపాటు క్రీడలు జరిగే సమయంలో మైదానంలో ఉంటూ వైద్య సేవలు అందించిన వైద్య అధికారి అవినాష్ కు, వారి బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.



అదేవిధంగా పోలీసు శారీరక దేహదారుద్య పరీక్షల నందు ఎటువంటి సమయములోనైనా తమ సేవలను అందించి క్రీడలను సజావుగా నిర్వహించేందుకు తోడ్పడిన ప్రత్యేకంగా శాలువా మెమెంటో అందజేసి సత్కరించారు.

ఈ క్రీడలను గెలుపొందిన వారి వివరాలు

100 మీటర్ల పరుగు పందెం1) డి గజానంద్ స్పెషల్ పార్టీ 2) బి అక్షయ్ జూనియర్ అసిస్టెంట్3) ఇంజమాముల్ హక్ స్పెషల్ పార్టీ 400 మీటర్ల పరుగు పందెం1) పి దేవన్న

2) ఇంజమాముల్ హక్3) కే మహేందర్ క్రికెట్ జట్టు విజేత ఆదిలాబాద్ స్పెషల్ పార్టీ,రెండవ బహుమతి ఆదిలాబాద్ సబ్ డివిజన్ పోలీస్.

వాలీబాల్ జట్టు విజేత

ఏ ఆర్ హెడ్ కోటర్స్ అదిలాబాద్.

రెండవ బహుమతి స్పెషల్ పార్టీ అదిలాబాద్.

కబడ్డీ జట్టు విజేత

ఏ ఆర్ హెడ్ కోటర్స్ అదిలాబాద్.

రెండవ బహుమతి స్పెషల్ పార్టీ అదిలాబాద్.

అదేవిధంగా మహిళల బ్యాట్మెంటన్ పురుషుల బ్యాట్మెంటన్ మహిళల పరుగు పందెం డబుల్ బ్యాట్మెంటన్ క్రీడలలో గెలుపొందిన అధికారులకు బహుమతులను అందజేసి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన గుర్రం సత్యనారాయణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఎమ్మెల్యే గా విజయం సాధించిన మట్ట రాగమయి ని వారి నివాసంలో జీపిఆర్ ట్రస్ట్ చైర్మన్ బ్రిందా హాస్పిటల్ మేనేజ్మెంట్ గుర్రం సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే రాగమయి ని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జీపిఆర్ ట్రస్ట్ టీం సభ్యులు విక్రమ్ తదితురులు పాల్గోన్నారు.



# ఉత్తం పద్మావతి నగర్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు... పాస్టర్ యేసయ్య



కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడలోని బాప్తి చర్చ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ యేసయ్య పర్యవేక్షణలో పట్టణంలోని ప్రధాన వార్డులలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈరోజు ఉత్తం పద్మావతి నగర్ లో బ్రదర్ జాన్, కవిత దంపతుల నిర్వహణలో ఈ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ వేడుకల్లో పాస్టర్ మాట్లాడుతూ ఏసుప్రభువుకు ఆయన బోధనలకు ఆయన అనుసరించిన మార్గములకు మనుషుల హృదయాలలో అలాంటివారు సుఖశాంతులతో ఆయుష్షు ఆరోగ్యాలతో వర్ధిల్లుతారని శుభ సందేశాన్ని అందించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. శ్రీమతి కవిత జాన్ భక్తులందరికీ క్రిస్మస్ విందుఇచ్చారుముఖ్యఅతిథిగా నడిగూడెం ఎంపీపీ శ్రీమతి జ్యోతి మధు బాబు, కోదాడ పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ శ్రీమతి జానకి యేసయ్య,హెడ్ కానిస్టేబుల్ జాన్, బొల్లి కొండా కోటయ్య, జగ్గు నాయక్, ఆనంద్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, లెనిన్, భూమ్ నాయక్ పాస్టర్ అశోక్ ఉత్తం పద్మావతి నగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మనకు తోడుగా యేసయ్య దీవెనలు

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, అక్షిత ప్రతినిధి :

సర్క్యూట్ గెస్ట్ హౌజ్ లో ఉన్న జెరూసలేం చర్చ్ లో పాస్టర్ ఐసక్ అధ్వర్యంలో మేరీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి సారిగ వరంగల్ పశ్చిమ నుండి ఎమ్మెల్యేగా గెలిచి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నందుకు గాను రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు వేడుకలలో పాల్గొన్న వారికి మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ప్రజలు నామీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు చాల సంతోషంగా ఉందని అందరికి నా కృతజ్ఞతలు అని అన్నారు.తదుపరి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




వరంగల్ ఎంపీ ఆస్పిరేంట్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఎప్పుడు కూడా మీరు ప్రజలలో ఇలాగే ఉండాలని ఎవరికీ ఏ సమస్య వచ్చిన మనకీ నాయిని అన్న ఉన్నారని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇసాక్,మైనారిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఇమ్మన్యులే, పాస్టర్ జోయెల్ పాస్టర్ కోర్నెల్, డాక్టర్ శ్రావణ్ కాలేబ్ తదితరులు పాల్గోన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీవారి గోశాల ప్రారంభోత్సవం...

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కే.పీ.హెచ్.బీ కాలనీ ఫేస్ 7 లో గల గోవర్ధనగిరి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీవారి గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారితో, ఆలయ కమిటీ ఛైర్మన్ బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని అన్నారు. గోమాతలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి సరికొండ రాజీనామా

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణ సామాజికవేత్త సరికొండ ఋషికేశ్వర్రాజు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లుగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక కార్యకర్తగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో పిఐఓ/ఏపీఐఓ,అప్పిలేట్ అధికారులు, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహనకు శిక్షణ తరగతులు నిర్వహిస్తానని, ఉచితంగా సమాచార హక్కు చట్టం-2005 పుస్తకాల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తానని తెలిపారు.

# రావూరి ఆటో కన్సల్టెన్సీ ప్రారంభించిన రాంరెడ్డి చరణ్ రెడ్డి



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం గట్టయ్య సెంటర్లో బోడెపుడి స్తూపం ప్రక్కన నిన్న రావూరి ఆటో కన్సల్టెన్సీ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ కన్సల్టెన్సీ ఖమ్మం జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ రావూరి శ్రీకాంత్ శెట్టి రంగారావు సముద్రాల శ్రీను జానకి రాములు రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో సినిమా వినోదాలు.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, అక్షిత ప్రతినిధి :

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈరోజు ఏషియన్ శ్రీ దేవీ మాల్ లో దళారి అనే సినిమాను వీక్షించడం జరిగింది.గోపాల్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమాని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డైరెక్టర్ గోపాల్ రెడ్డితో మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి మూవీని వీక్షించారు, సినిమా చూసిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సినిమాలనే ప్రజలు ఆదరిస్తారని సినిమా చాలా బాగుందని గోపాల్ రెడ్డిని అభినందించడం జరిగింది. రానున్న రోజులలో సినిమా టికెట్ల రేట్లు కూడ తగ్గిస్తామని సామాన్యులకి అందుబాటులో ఉండేలా సినిమా రేట్లు ఉంటాయని అన్నారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ మాట్లాడుతూ టికెట్ రేట్లు సామాన్య ప్రజలకి అందుబాటులో ఉండేలా మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని ప్రజలకి ఎలాంటి సమస్యలు వచ్చినా కూడా మన ఎమ్మెల్యేకి చెప్పుకోవాలని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ రావు మరియు డైరెక్టర్ గోపాల్ రెడ్డి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎంపీ ఆస్పిరెంట్ లు పాల్గొన్నారు.



# వరంగల్ మహా నగరంలో విజృంభిస్తున్న దొంగలు





## రాత్రుల్లో పోలీస్ పెట్రోలింగ్ లేకపోవడం కూడా కారణమే

**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ మహానగరంలో విజృంభిస్తున్న దొంగలు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న దేశాయిపేట కాశిబుగ్గ ఎల్బీనగర్ శాంతినగర్ ప్రాంతాలలో రాత్రివేళలో పాన్ షాపు కిరాణా షాపులలో దొంగలు స్వైర విహారం చేస్తున్నారు. దగ్గరలో ఉన్నటువంటి చిన్న వడ్డేపెల్లి చెరువు పరిసర ప్రాంతాల్లో గంజాయి మద్యం సేవిస్తూ రాత్రి వేళల్లో రెండు మూడు గంటల ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. పోలీసుల పహారా పోలీసుల రాత్రివేళ పెట్రోలింగ్ లోపించడం వల్ల ఇటువంటి దొంగతనాలు జరుగుతున్నట్లు ప్రజలు బెంబేలెత్తుతున్నారు ఇప్పటికైనా పోలీసులు దొంగల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలకు పోలీసుల పట్ల విశ్వాసం కలిగే చేసే ప్రయత్నం చేయాలని అంటున్నారు గంజాయి మత్తుమద్యం దొంగతనాలు చేసే వారితో పోలీసులు కుమ్మక్కైనట్లు ప్రజల్లో అనుమాలున్న దృష్ట్యా కేసులు పెట్టడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు ధైర్యం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. స్మశాన వాటిక కళాశాల మైదానం చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో ఈ యొక్క దొంగల ముఖ స్వైర విహారం చేస్తున్నట్లు అడ్డొచ్చే వారిని చంపేసే ప్రయత్నం కూడా చేస్తున్నారని ఈ సందర్భంగా బయటికి రావాలంటే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.



ఈనుమాముల,దేషాయిపెట్, లక్ష్మి టౌన్ షిప్, ఎన్ ,పి,ఆర్ నగర్,కాశీబుగ్గ, శాంతినగర్,బ్యాంక్ కాలనీ,బృందావన కాలనీ,పోచమ్మ మైదాన్,లలో పెట్రోలింగ్ నిర్వహించాలని అనేక అపార్ట్మెంట్లు ఈ ప్రాంతం లో కొత్తగా నిర్మిస్తూ ఇతర రాష్ట్రాల నుండి లేబర్ ను తీసుకు వస్తున్న దృష్ట్యా వారి పై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయని సిసి కెమెరాలు పనితీరు కూడా మెరుగు పరచాలనీ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



**అక్షితన్యూస్ ఘట్కేసర్ మంగళవారం 19**

మేడ్చల్ జిల్లా ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని నేషనల్ హైవే సమస్యలపై ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి జాతీయ రహదారి డిప్యూటీ మేనేజర్ నవకాంత్ తో కలిసి ఘట్కేసర్ మైసమ్మగుట్ట క్రాస్ రోడ్డు,అన్నోజిగూడా ఎన్టీపీసీ క్రాస్ రోడ్డు అండర్ పాస్, అంకుషాపూర్ మరియు ఔషపూర్ బ్రిడ్జ్ ల నిర్మాణస్థలని మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఢిల్లీలో కలసి వినతి పత్రం అందజేసిన వెంటనే స్పందించి అంకుషాపూర్ అండర్ పాస్ బ్రిడ్జ్ మంజూరు చేసినందుకు మరియు ఎన్ టి పి సి చౌరస్తా వద్ద అండర్ పాస్ మరియు ఘట్కేసర్ చౌరస్తా గట్టు మైసమ్మ దగ్గర అండర్ పాస్ నిర్మాణానికి స్పందించారు అతి త్వరలో ఇట్టి పనులకు ప్రారంభిస్తామని అధికారులు తెలియజేశారు ఇంత త్వరగా స్పందించి అధికారులను పంపినందుకు కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గట్కారి ,ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుండెపోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుడు దుస సుదర్శన్ సోమవారం రాత్రి హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న భవన కార్మిక సంఘం నాయకులు వెళ్లి సుదర్శన్ మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు 3000 రూపాయల ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు చెప్యాల మధు రెడ్డి, అల్వాల ఎల్లయ్య , జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య , కుకుడాల పుల్లయ్య, ఇరుగు మహేందర్, ఉప్పర్ నరసయ్య, రాగిరి సత్తయ్య, రాగిరి సిద్ధులు, అల్వాల్ రాజు, గంధమల్ల ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలలో మూడవది అమలు కాబోతుంది

**టిపిసిసి కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్**

**జిల్లా బీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్**

**నియోజక వర్గ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

డిసెంబర్ 28వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. వీటిని గ్రామాల్లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చినట్టు వారు తెలిపారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తారని, అందులోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని టిపిసిసి కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ తెలిపారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణతోపాటు, ఇది వరకే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, తప్పులు సరిచేయడం వంటి వాటికి కూడా అవకాశం ఇవ్వనుంది. ఇందుకోసం ఈ నెల 28వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ గ్రామ సభల్లోనే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేయడం, పింఛన్ల దరఖాస్తుకూ అవకాశం ఇవ్వడం, హౌజింగ్ పైనా లబ్ధిదారుల నిర్ణయం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు.రేషన్ కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ సుమారు ఆరు సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ జరగలేదు. ఇప్పటికే లక్షలుగా రేషన్ కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సత్వరం పరిష్కరిస్తామని అన్నారు.



# జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కేస కిరణ్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో నోముల ప్రవీణ్, ఎటెల్లి పరమేష్ తదితరులు ఉన్నారు.

# ఉత్తమ డ్రైవర్‌కు సత్కారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డిపోలో ప్రతినెల ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్ సన్మాన కార్యక్రమంలో భాగంగా గత 28 సంవత్సరాలలో డ్రైవింగ్ లో ఎలాంటి ప్రమాదం జరగకుండా, నైపుణ్యత ప్రదర్శించిన డ్రైవర్ అశోక్ కుమార్ ను ముఖ్య అతిధులు టూ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్ఐ రాంబాబులు మంగళవారం డిపోలో శాలువా, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల డిఎంకు అభినందనలు తెలిపారు. ఎందుకంటే ప్రస్తుత కాలమందు డ్రైవర్ కు డ్రైవింగ్ కత్తి మీద సాము లాంటిది, ఎందుకంటే తాను ఇతరులకు బస్సును తగిలించిన లేదా ఇతరులు అజాగ్రత్తగా వచ్చి బస్సుకు తగిలిన డ్రైవర్ దే తప్పు అన్నట్లుగా భావించే వారున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య డ్రైవర్ చాలా జాగ్రత్తగా , చాకచక్యంగా ఓర్పు, సహనంతో , శ్రద్ధగా బస్సు నడుపుతూ ప్రయాణికులను నిత్యం వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తూ ,ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉత్తమ డ్రైవర్గా ఎన్నికైన వారిని సన్మానిస్తూ స్ఫూర్తిని ఇతరులకు ఉండాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకుగాను అధికారులు, ఉత్తమ డ్రైవర్ అశోకు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిఎం బి. పాల్, ఎంఎఫ్ యాదగిరి, లీడింగ్ హ్యాండ్ శ్రీనివాసు, సేఫ్టీ వార్డెన్ టిఎస్ రెడ్డి, సెక్యూరిటీ బ్రాంచ్ జానకి రెడ్డి, ఎడిసిలు సిబ్బంది పాల్గొన్నారు .

# ఆర్థిక సహాయం అందజేసిన ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల బిక్షపతి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ,వారికి తోచినంత సహాయం చేయడం లోనే అసలైన సంతృప్తిందని, నిరుపేద కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. అడగకుండానే ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్ కు రుణపడి ఉంటామని ఆ కుటుంబ సభ్యులు తెలిపారు.

# వైభవంగా మహా పడిపూజ

## స్వామి నామస్మరణలతో మారుమోగిన ఇంద్రపాల నగరం అయ్యప్ప కొండ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**





యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో కొండపై వెలసి ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఇంద్రపాలనగర అయ్యప్ప దీక్షాపరుల సారథ్యంలో భరణి తంత్రి కరకములచే అంగరంగ వైభవంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వందలాదిమంది అయ్యప్ప దీక్షాపరులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు కొన్ని సంవత్సరాలుగా అనివార్య కారణాలవల్ల శబరిమలైకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నటువంటి అయ్యప్ప దీక్షాపరులు ఇంద్రపాలనగర కొండపై వెలసియున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పిస్తున్నారు రోజురోజుకు భక్తుల కొలహాలముతో విరాజిల్లుతున్న ఇంద్రపాలనగర అయ్యప్ప స్వామి. భక్తులకు కోరిన కోరికలకు కొంగుబంగారంగా ప్రసిద్ధిగాస్తున్నాడు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములు. తదితర అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

# మౌళికసదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం..

## ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ మెయిన్ రోడ్డు లో తలెత్తినటువంటి డ్రైనేజ్ సమస్యను, జేపీ నగర్ కాలనీలో నూతనంగా సి,సి రోడ్డు నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను, వాటర్ వర్క్స్ ,జిహెచ్ఎంసి అధికారులు మరియు స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ కాంత్ మాట్లాడుతూ కృషి నగర్ కాలనీ మెయిన్ రోడ్డు లో తలెత్తినటువంటి డ్రైనేజ్ సమస్యను, జేపీ నగర్ కాలనీలో నూతనంగా సి,సి రోడ్డు నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను వాటర్ వర్క్స్ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలించడం జరిగినది అని, కృషి నగర్ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజ్ సమస్యను తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అని, జేపీ నగర్ కాలని లో వెంటనే నూతనంగా నిర్మాణం చేపట్టబోయే సి,సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను తెలియజేయడం జరిగింది అని, కృషి నగర్, జేపీ నగర్ కాలనీల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, కాలనీలలో నూతనంగా నిర్మాణం చేపటినటువంటి, యూజిడి మరియు సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేయడం జరిగింది అని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సౌకర్యాలు కలిపిస్తామని మియాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి డి ఈ దుర్గా ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, స్థానిక నాయకులు మాద్రపు గంగాధర్ రావు, రామాంజనేయులు, అన్ని రాజు , వెంకట్ రెడ్డి , అశోక్ , శివ ముదిరాజ్, నాగరాజ్ యాదవ్ ,%ఎ% సుధాకర్ , గంగారాం , కిషోర్,వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య , మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలి

## – జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్య కొనుగోలుకు 231 కేంద్రాలు ప్రతిపాదించి మంగళవారం నాటికి 226 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 93 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 18505.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి సిఎంఆర్ ఎంత ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ధాన్య కొనుగోళ్ళను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓపిఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంతమేర సేకరించింది ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల జిల్లా సహకార అధికారిణి విజయకుమారి జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ. అలీమ్ అదనపు డిఆర్డీవో జయశ్రీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.